


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

బుధవారం 30 జూలై 2025

పేజీలు - 08





# హైవేకు క్లియరెన్స్!

**కడప- రేణిగుంట రహదారికి వైల్డ్‌లైఫ్ గ్రీన్‌సిగ్నల్**

**రూ.3,232 కోట్లతో 122 కిలోమీటర్ల ఫోర్‌లైన్ రహదారి విస్తరణ**

**రెండు ప్యాకేజీలుగా చేపట్టనున్న పనులు**

**నేడో..రేపో పనులు ప్రారంభం**

**రెండేళ్ళలో నిర్మాణం పూర్తి..**

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

కడప-రేణిగుంట హైవేకు వైల్డ్ లైఫ్ పచ్చజెండా ఊపింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. కడప జిల్లాలోని సిద్ధవటం మండలం భాకరాపేట వద్ద ఉన్న పెద్దపల్లి, రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట వద్ద టోల్‌ప్లాజా ఏర్పాటు చేయనున్నారు. సోలాపూర్ - చెన్నై జాతీయరహదారి విస్తరణలో భాగంగా కడప నుంచి రేణిగుంట వరకు 122 కిలోమీటర్ల దూరం ఫోర్‌లైన్ రహదారిగా విస్తరించేలా ప్రాజెక్టు మంజూరైంది. అటవీశాఖ, పర్యావరణ అనుమతులు గత డిసెంబరులో వచ్చాయి. అయితే వైల్డ్‌లైఫ్ విభాగం అనుమతుల్లో జాప్యం జరిగింది. ఫలితంగా టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభం కాలేదు. అయితే ఎన్‌హెచ్‌ఎ (నేషనల్ హైవే అథారిటీ) ఒత్తిడి మేరకు వైల్డ్‌లైఫ్ అనుమతులు కూడా దక్కాయి. దీంతో త్వరలో పనులు ప్రారంభంకానున్నాయి.

వార్త 2పేజీలో

## పీ4 గొప్ప అవకాశం..

# మానవతను చాటుకోండి!

**మార్గదర్శుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**పేదరిక నిర్మూలనకు మార్గదర్శులవ్వండి..**




**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 ఫౌండేషన్ కార్యక్రమం విధానం మానవతను చాటుకునే మార్గదర్శులకు గొప్ప అవకాశం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులోపి-4 కార్యక్రమంకు సంబంధించి జిల్లాలోని మార్గదర్శకులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మార్గదర్శులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో పేదరిక నిర్ములనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పీ4 ఫౌండేషన్ ద్వారా.. ప్రతి బంగారు కుటుంబం కూడా భవిష్యత్ మార్గదర్శిగా ఎదగగలదని ఆకాంక్షించారు. మన ఉన్నతికి ప్రతిస్థాయిలో నిస్వార్థంగా సాయం చేసిన వారు ఎంతో మంది ఉంటారన్నారు. వారందరినీ స్ఫూర్తిగా తీసుకొని మనం స్వచ్ఛందంగా మనకు చేతనైన సాయంను అవసరమైన కుటుంబాలకు అందిద్దామని పిలుపునిచ్చారు. పి4 ఫౌండేషన్ ద్వారా ..మిగతా 2పేజీలో

## మెప్మా ఆర్పీలకు

# వేతన కష్టాలు

**నాలుగు నెలలుగా మెప్మా ఆర్పి లకు అందని వేతనాలు**

**అన్ని రకాల ప్రభుత్వ పనులకు ఆర్పీలే ఆధారం**

**వేతనాలు మంజూరు చేయడంలో మీన వేషాలు లెక్కిస్తున్న ప్రభుత్వం**

**నెలవారీ కంతులు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నామంటున్న ఆర్పీలు**

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో పని చేస్తున్న రిసోర్స్ పర్సన్ (ఆర్పి) లకు వేతన కష్టాలు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు నెలలుగా వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని ఆర్పీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న అరకొర వేతనాలతో కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్పీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మెప్మా ఆర్పిల విధులు...**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)ల పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ (ఆర్పీ)లకు అదనపు బాధ్యతలు భారంగా మారుతున్నాయి. పట్టణాల్లో స్వయం సహాయక మహిళా సంఘాల ఏర్పాటు, వాటి బలోపిత, రుణాలు ఇప్పించడము, సకాలంలో రుణాలు చెల్లించేలా ప్రయత్నాలు చేయడము, పొదుపు పాటింప చేయడము, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, నిర్ణీత గడువుల్లో మహిళా సంఘాల సమావేశాలు, వార్డు సమాఖ్య సమావేశాలు నిర్వహించి పలు తీర్మానాలు చేయించడం, ఇవే కాక క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాల సర్వేలు, ఇతర కార్యక్రమాలలో..మిగతా 2పేజీలో

## పెద్దచెప్పలి హైస్కూల్ హెచ్‌ఎంను

# సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** కమలాపురం మండలం పెద్ద చెప్పలి హైస్కూల్ హెడ్మాస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళితే.. కమలాపురం మండలం పెద్ద చెప్పలి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఓబుల్ రెడ్డి మద్యం తాగి పాఠశాలకు వెళ్లిన నేపథ్యంలో స్కూల్ నుంచి బయటకు పంపిన సహచర ఉద్యోగులు.. ఈ విషయం మీడియాలో ప్రచారం కావడం తో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వెంటనే స్పందించారు. ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ చేయాలని డీఈఓ ని విచారణ అధికారిగా నియమించారు.

## ఆక్రమణలో ..

# నడకదారులు




2లో

# ఆక్రమణలో నడకదారులు

**కోట్లు ఖర్చు పెట్టిన ప్రజలకు ఉపయోగపడని తీరు**
**కొరవడిన పర్యవేక్షణ... నిద్రావస్థలో నగరపాలక అధికారులు**



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని ప్రధాన రహదారుల వెంబడి ప్రజలు నడక సాగస్తే ప్రమాదాలు సంభవించడంతో పాటు ట్రాఫిక్ సమ్రస్యలు తలెత్తుతాయనే ఉద్దేశ్యంతో నగరపాలక అధికారలు పాదాచారులు సురక్షింతగా నడిచి వెళ్లడానికి అనుగుణంగా నడక దారులు( ఫుట్‌పాత్) లను ఏర్పాటు చేశారు. అయితే నేడు అవి అక్రమణకు గురై ఏర్పాటు చేసిన లక్ష్యం నీరుకారి పోయింది. ఎక్కడ పడితే అక్కడ వ్యాపారులు ఫుట్‌పాత్‌ల పై తమ షాపులను ఏర్పాటు చేసుకుని దర్జాగా వ్యాపారా లు చేసుకుంటున్నారు. దీంతో కొనుగోలు దారులు తమ వాహనాలను రోడ్డుకు అడ్డంగా ఎక్కడపడితే అక్కడ నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నాయి. ఈ సమస్య ముఖ్యంగా కడప నగరంలోని వై జంక్షన్ నుండి అప్సర థియేటర్ వెళ్లే రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఫుట్‌పాత్‌ను పూర్తిగా అక్రమించి రేకుల సైతం వేసుకొని రూమ్ లాగా ఏర్పాటు చేసుకుని తమ వ్యాపారాలను సాగించుకుంటున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ నుండి పాత బస్టాండుకు వరకు, దీంతోపాటు అప్సర సర్కిల్ నుండి పాత బైపాస్ సర్కిల్ వరకు ఇలాగే ఫుట్‌పాత్‌లను ఆక్రమించి కనీసం ప్రజలు నడిచి వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా చేశారు. ఇలా ఈ ప్రాంతాల్లోనే కాదు కడప నగరంలో చాలా రోడ్ల ఫుట్‌పాత్‌లను అక్రమించి ధర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. అదేమని అడిగే న్యాధుడే లేడు. నగరపాలక సంస్థ అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. చిరు వ్యాపారుల ఆక్రమణతో ఫుట్ పాతులపై నడిచి వెళ్లేందుకు పూర్తిగా అవకాశం లేకుండా పోయింది, ప్రజలు అవసరం నిమిత్తము రోడ్డుపైకి రావాలంటే జంకుతున్నారు. విపరీతమైన స్పీడుతో వాహనాలు దూసుకపోతుండంతో జనాలు భయాందోళనకు లోనవుతున్నారు, వై జంక్షన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ రోడ్డులో పోవాలంటే సొంత పనుల మీద వచ్చే ప్రజలు, ఆసుపత్రులకు కార్యాలయాలకు వెళ్లే వారు సైతం చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు, ఇప్పటికైనా కడప నగరపాలక సంస్థ అధికారులు చొరవ చూపి ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

**ఆక్రమణలు త్వరలో తొలగిస్తాం**



కడప నగరంలో నడకదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు నిర్మాణాలు తొలగిస్తాం, ఇప్పటికే నగరంలో రెడ్డు, ఆరంజ్, గ్రీన్ జోన్, లుగా విభజించి పనులు మొదలు పెట్టాం, తొందర్లోనే మిగతా జోన్లు కూడా నడక దారిలోని అక్రమ నిర్మాణాలు తొలగిస్తాం,

**–మనోజ్‌రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్, కడప**

## బ్యాంకు వద్ద ప్రత్యేక నిఘా ఉండాలి : ఎస్ఐ పెద్ద ఓబన్న

**వల్లూరు మేజర్‌న్యూస్:** కట్టుదితమైన భద్రత ప్రత్యేక నిఘా బ్యాంకుల వద్ద ఏర్పాటు చేసుకోవాలని వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న సూచించారు, మంగళవారం మధ్యాహ్నం మండల పరిధిలోని వల్లూరు గణేష్ పురం లో ఉన్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకును ఎస్ఐ సందర్శించారు, ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు బ్యాంకులో నిఘా అలారం సెక్యూరిటీ గార్డు కట్టుదిట్టమైన భద్రతతో పాటు సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఉండాలన్నారు, బ్యాంకు భద్రత గురించి బ్రాంచ్ మేనేజర్ నాగ ముని నాయక్‌తో వివరాలు అడిగి తెలుసుకున్నారు, బ్యాంకు భద్రతకు సంబంధించిన పటిష్టమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు, శ్రీ సత్యసాయి జిల్లాలో ఎస్ బి ఐ బ్యాంకులో జరిగిన చోరీ సంఘటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బ్యాంకుల వద్దపటిష్ట భద్రతపై అప్రమత్తంగా ఉండాలని తెలపడం జరుగుతుందని ఎస్ఐ వివరించారు, బ్యాంకు లోపల బయట ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులను గమనించట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు..

# హైవేకు క్లియరెన్స్!

**కడప బ్యూరో – మేజర్‌న్యూస్**

ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయి. రూ.3,232 కోట్లతో కడప– రేణిగుంట హైవేను లక్ష్మీ ఇన్‌ఫ్రా సంస్థ కాంట్రాక్టు పనులు దక్కించుకుంది. ఇప్పటికే ఆ సంస్థ నిర్మాణపనులకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకుంది. తాము పనులు ప్రారంభించేందుకు సిద్ధమని ఎన్‌హెచ్ఎ అధికా రులకు సమాచారం కూడా ఇచ్చింది. దీంతో త్వరలోనే పనులు ప్రారంభం కాను న్నాయి. ప్రారంభమైన రెండేళ్లలో హైవే పనులు పూర్తి చేయాల్సి ఉంది. కడప–రేణిగుంట నేషనల్ హైవేలో 82 కిలోమీటర్ల దూరం గ్రీన్ ఫీల్డ్ పరిగణలోకి తీసు కున్నారు. కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాల పరిధిలో 122 కిలోమీటర్ల మేర ఈ హైవే నిర్మాణం కొనసాగుతుంది. కడప నుంచి భాకరాపేట వరకు ఇప్పుడున్న రెండు వరసల దారిని నాలుగు వరసలుగా మార్చుతారు. భాకరాపేట నుంచి రైల్వేకోడూరు అవతల శెట్టిగుంట వరకు 82 కిలో మీటర్ల మేర కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించనున్నారు. శెట్టిగుంట నుంచే రేణిగుంట సమీపంలో ఉన్న హైవేను అనుసంధానిస్తూ ఫోర్‌లైన్‌గా మార్చనున్నారు. రేణిగుంట పట్టణానికి సమీ పంలో 3.5 కిలోమీటర్ల మేర బైపాస్ రహదారి నిర్మించనున్నారు. ఈ హైవే ప్రాజె క్టును రెండు ప్యాకేజీలుగా పూర్తి చేయనున్నారు. కడప నుంచి ఓబుళవారిపల్లె మండలంలోని చిన్నఒరంపాడు వరకు 64 కిలోమీటర్లు తొలి ప్యాకేజీగా, చిన్న ఓరంపాడు నుంచి రేణిగుంట వరకు 58 కిలో మీటర్ల దూరాన్ని రెండో ప్యాకేజి కిందికి తీసుకొచ్చారు. అయితే కీలకమైన వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. అటవీ ప్రాంతం ఉండే కొంత భాగాన్ని గ్రీన్‌ఫీల్డ్‌కు చేర్చారు. అందువల్ల ఒకటిన్నర మీటర్ ఎత్తులో హైవే నిర్మాణం చేప ట్టనున్నారు. జంతువులు సంచరించేందుకు వీలుగా ఈ హైవే 5.5 కిలోమీటర్ల పరిధిలో 11 చోట్ల వంతెనలు నిర్మించనున్నారు, వంతెనలపై నుంచి వాహనాలు రాకపోకలు వెళ్లేలా నిర్మాణం చేయనున్నారు. వంతెనల కింద భాగంలో వన్యప్రాణులు రాకపోకలు కొనసాగించేందుకు సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

**ట్రాఫిక్ అంతరాయం లేకుండా..**

ప్రస్తుతం ఈ రహదారిలో తిరుపతి, చెన్నై, ముంబై, హైదరాబాద్ మధ్య రాకపోకలు భారీగా సాగిస్తున్నాయి. నిత్యం 18 వేలకుపైగా వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నట్లు నేషనల్ హైవే అథారిటీ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాల నుంచి పుణ్యక్షేత్రమైన తిరుపతి, చెన్నై నగరాలకు వెళ్లే వారికి కడప–రేణిగుంట రహదారి ఎంతో కీలకం. అందువల్ల విపరీతమైన రద్దీ ఉంటుంది. చాలా సార్లు ఫలితంగా ట్రాఫిక్ స్తంభిస్తోంది. తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయి. ప్రయాణ సమయం కూడా పెరుగుతోంది. ఫలితంగా సకాలంలో గమ్యాలకు చేరలేని పరిస్థితి. అయితే ప్రస్తుతం హైవే నిర్మాణంలో ఈ ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఏదిఏమైనప్పటికీ సుధీర్ఘకాంలగా ఎదురు చూస్తున్న కడప –రేణిగుంట రహదారి నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానుంది.

# పీ4 గొప్ప అవకాశం.. మానవతను చాటుకోండి!

(మొదటి పేజీ తరువాయి)

మనం మరో పది మందికి సాయం చేసే అవకాశం మనకు కలుగుతుందన్నారు.

**పీ4 పై పవర్ పాయింట్ ప్రజంటేషన్...**

పేదరిక నిర్మూలనలో భాగంగా 'మార్గదర్శి– బంగారు కుటుంబాలు' పేరు తో రాష్ట్ర ప్రభుత్వం పీ4 కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పీ–4(పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్) కార్యక్రమం ద్వారా వైఎస్ఆర్ కడప జిల్లాలో మార్గదర్శులకు పి–4 కార్యక్రమంపై అవగాహనకల్పించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పి –4 కార్యక్రమం అమలు తీరును వివరిస్తూ.. తద్వారా బంగారు కుటుంబాలు సాకారం ఎలా జరుగుతుందనే విషయాన్ని క్షుణ్ణంగా వివరిస్తున్నారు. మన సంపాదనలో దశమ భాగాన్ని సమాజం కోసం కార్తి చేయాలనే.. శాస్త్రాలు చెప్పిన ప్రకారం.. దశమ భాగాన్ని పంచలేకపోయినా 2–5 వ భాగం సమాజం కోసం ఖర్చు చేస్తే.. సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించగలం అని మార్గదర్శులను గుర్తు చేశారు. తలా పిడికెడు గుప్పిడి బియ్యం పొగుచేసి.. ఒక కుటుంబం ఆకలి తీర్చే పురాతన పద్ధతిని ఆధారంగా చేసుకుని, పేదరిక నిర్మూలనలో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం స్ఫూర్తితో.. రాష్ట్ర ప్రభుత్వం పి4 ఫౌండేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. మన దైనందిన జీవితంలో మన చుట్టూ ఉన్నవారికి మనకు తెలియకుండానే ఏదొక విధంగా సహాయం చేసి ఉంటామని తెలిపారు. మనం ఈ రోజు ఒక సామాజిక హెూదాను, గుర్తింపును కలిగిన స్థాయిలో ఉన్నామంటే.. మనం ఈ స్థాయికి రావడానికి మన జీవితంలో ఒక్కరు కానీ అంతకంటే ఎక్కువ మంది స్ఫూర్తి దాతల సహాయం చేసి ఉంటారనే విషయాన్ని గుర్తు చేశారు. స్టార్ట్ అప్ కల్చర్ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి4 ఫౌండేషన్ అమలు కార్యక్రమం మార్గదర్శులను ఎంతో స్ఫూర్తినిస్తోందన్నారు. అందుకోసం.. ప్రతి గ్రామంలోని అన్ని కుటుంబాలను 360ళీ కోణంలో వారి అవసరాలను పరిశీలించి... ఒక యాప్ ద్వారా ఆయా కుటుంబాల అవసరాలను సూచించడం జరిగిందన్నారు. మార్గదర్శులుగా మీకు నచ్చిన, చేయదగిన సాయాన్ని, అవసరాన్ని కోరే కుటుంబాలకు సహాయం అందించవచ్చున్నారు.

**జిల్లాలో పేదరికాన్ని నిర్మూలించవచ్చు..**

జిల్లాలో పేదరిక నిర్మూలనలో పి 4 కార్యక్రమం కీలకంగా వ్యవహరించనున్నదని, పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు



మార్గదర్శుల సహకారంతో బంగారు కుటుంబాలకు బంగారు భవిషత్తును అందించాలన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సమస్యలు, సలహాలు సూచనలు తెలియజేయాలన్నారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించడంతో పాటు వారిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శులు సహృద్భవంతో ముందుకు సాగాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసుకొని బంగారు కుటుంబాల దత్తత ఎంపిక నమోదు క్షేత్ర స్థాయిలో వేగవంతంగా పూర్తి చేసి తప్పక ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం అందించిన మార్గదర్శకాలు మేరకు మార్గదర్శులను దత్తత తీసుకోవాలన్నారు. మన జిల్లాకు చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలన్నారు. ఎంపీడీవోలు, తాసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లతో పలు పి 4 బంగారు కుటుంబాలను గుర్తిం చి వారి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, పి4 బంగారు కుటుంబాల కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి, డోర్ టు డోర్ వెరిఫై చేసి ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మార్గదర్శుల నుండి వారు చేస్తున్న సేవలు, వారి అభిప్రాయాలు, సలహాలను స్వీకరించారు. కార్యక్రమంలో కేఎంసీ కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్ర మోహన్, సిపిఓ హజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డ్వామా పీడి అదిశేషారెడ్డి, ఇండస్ట్రీస్ జీఎం చాంద్ బాషా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆర్పీలకు వేతన కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్పీలు విధులు నిర్వహిస్తూ ఉన్నారు. వీటికి తోడు ప్రభుత్వం ఎక్కడ బహిరంగ సమావేశాలు నిర్వహించిన ఆ సమావేశాలకు పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలను ఆర్పిలే స్వయంగా తీసుకువెళ్లే తదితర కార్యక్రమాలను కూడా ప్రభుత్వము వినియోగించుకుంటుంది. కానీ వీరికి చెల్లించాల్సిన వేతనం మాత్రం ఇవ్వడంలో జాప్యం చేస్తూ ఉందని ఆర్పీలు సంబంధిత యూనియన్, అసోసియేషన్ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలు సుమారు రూ.12000 వేలకు పైగానే పొదుపు సంఘాలు ఉన్నాయి. 506 ఎస్ఎల్ఎఫ్ గ్రూపులు ఉన్నాయి. అలాగే ఎర్రగుంట్ల మెప్మా పరిధిలో 652 పొదుపు సంఘాలు ఉండగా, 23 మంది ఆర్పీలు, 23 మంది ఎస్ఎల్ఎఫ్ లు, ఒక టిఎల్ఎఫ్ ఉన్నారు. వీరందరికీ గత నాలుగు నెలలుగా గౌరవ వేతనాలు అందలేదు. వేతన మంజూరులో ప్రభుత్వం మీన వేషాలు లెక్కిస్తుందని యూనియన్ లుఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వం మంజూరు చేసిన వేంటనే వారి ఖాతాలో జమ**



ఈ విషయంపై ఎర్రగుంట్ల మెప్మా టిఎంసి నాగేంద్ర ను వివరణ కోరగా ఎర్రగుంట్ల మెప్మా పరిధిలో 23 మంది ఆర్పీలు పని చేస్తున్నారు. 652 గ్రూపులు ఉన్నాయన్నారు .23 మంది ఆర్పీలకు నాలుగు నెలలుగా వేతనాలు రాలేదన్నారు ప్రభుత్వం వేతనాలు మంజూరు చేసిన వెంటనే వారి ఖాతాలో జమవుతాయన్నారు ఆర్పీల వేతనాల విషయంపై ఇది వరకే మెప్మా జిల్లా ఉన్నత అధికారులకు తెలియజేశామన్నారు.

**– ఎర్రగుంట్ల టిఎంసి నాగేంద్ర**

# వైసీపీ శ్రేణుల్ని కుటుంబ సభ్యుల్లా భావించే నేత వైయస్ జగన్

### తాడేపల్లె కేంద్ర కార్యాలయంలో జగన్‌ను కలిసిన రెడ్యం కుటుంబం



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ సీపీ శ్రేణులను, నేతలను, కార్యకర్తలను అభిమానించడంలో వారిని ఆదుకోవడంలో వైయస్సార్ సీపీ అధి నేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి మించిన వారెవ్వరు లేరని, తమ పార్టీ అధికారంలో లేకపోయినా ఇలాంటి గొప్ప నేత వద్ద పనిచేస్తున్నందుకు గర్విస్తున్నామని, తనను తమ కుటుంబ సభ్యునిగా భావించి గౌరవిస్తున్నారని వై.ఎస్. జగన్ ను వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్య%శీ% వెంకటసుబ్బారెడ్డి కొనియాడారు. రెడ్య%శీ% తన సోదరుడు వైసీపీ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, కుమారుడు రెడ్య%శీ% వెంకట సాయి ప్రత్యూష్ రెడ్డి, రెడ్య%శీ% సోదరుడి కుమారుడు రెడ్య%శీ% ధీరజ్ రెడ్డి లు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి సతీష్ కుమార్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష తో కలసి వై.ఎస్. జగన్ ను తాడేపల్లె వైయస్సార్ సిపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం కలిశారు. తనను వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్ ను ఘనంగా సన్మానించి చిత్రపటాన్ని అందించారు. తనకు ఇచ్చిన పదవికి సంపూర్ణంగా న్యాయం చేస్తానని, మీలాంటి నాయకుడిని తన రాజకీయ జీవితంలో చూడలేదని మాట తప్పడం-మడమ తిప్పడం జగన్ రాజకీయ చరిత్రలో లేదని ఆయన మరొక్కసారి కొనియా డారు. సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత వాస్తవమో జగన్ మరొక్క సారి ముఖ్యమంత్రి కావడం అంతే వాస్తవమని రెడ్య%శీ% స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్ రెడ్డి, వైయస్సార్ సిపి నేతలు తుపాకుల పోలీస్ గంగిరెడ్డి, అంకిరెడ్డి అరుణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శక్తి మొబైల్ యాప్ మహిళలకు రక్ష



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శక్తి మొబైల్ యాప్ మహిళలకు రక్ష అని 3 టౌన్ మహిళా పోలీస్ శివకుమారి తెలిపారు. స్థానిక ఎద్దుల వెంకట సుబ్బమ్మ గర్ల్స్ హైస్కూల్ నందు మంగళవారం విద్యార్థులకు చదువుతో పాటు సమాజంలో మనం ఎలా మెలగాలనే వివరాలు మరియు 100, 112,1098,1930 నెంబర్ లకు ఏ సందర్భంగా కాల్ చేయాలో గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ గురించి శక్తి అప్ గురించి మరియు సెల్ ఫోన్లను ఏ విధంగా ఉపయోగించుకోవాలని, సెల్ఫ్ డిఫెన్స్ ఎలాచేసుకోవాలనే విషయాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా రూపొందించిన శక్తి (ఎసీఎస్) మొబైల్ యాప్ ను ప్రతి మహిళ, యువత తన మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని, తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంగళవారం పిలుపునిచ్చారు. మహిళల మొబైల్ ఫోన్లో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా ఒక కుటుంబసభ్యుడు మీకు తోడు ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్లోని ఎసీఎస్ బటన్ ను ప్రెస్ చేస్తే క్షణాల్లో పోలీసు బృందం మీరున్న ప్రాంతానికి చేరుకుని రక్షణగా నిలుస్తారని చెప్పారు. రాత్రి సమయాల్లో మహిళలు నైట్ షెల్టర్లలో వేచి ఉండేందుకు దగ్గరలో ఉన్న నైట్ షెల్టర్ల వివరాలు, సమీపంలోని పోలీస్ స్టేషన్ల ఫోన్ నంబర్లు, హెల్ప్ లైన్ నంబర్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబో తుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీ.యం.రిలీఫ్ ఫండ్ 62 వేలు చెక్కును మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చేతుల మీదుగా పంపిణీ



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం గ్రామపంచాయతీ పరిధిలోని తవ్వా వెంకట రమణయ్య కుటుం బానికి తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ 62000 అరవై రెండు వేల రూపా యలు రాష్ట్ర ప్రభుత్వం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడంతో సంబంధిత బాధి తుల కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే టిడిపి నేత విజయమ్మ అందించా రు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయానికి ప్రభుత్వం అందించిన ఆర్థిక సహా యం నిస్సహాయ స్థితిలో ఉన్న మమ్ములను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ పండును రిలీజ్ చేసి మమ్ములను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పార్టీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏటిఎంల వద్ద సీసీ కెమెరాలు, అల్లారం సిస్టమ్ పని చేసేలా చూసుకోండి

### బ్యాంకు మేనేజర్లతో డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మైదుకూరు పట్టణం, మండలంలోని అన్ని బ్యాంకుల దగ్గర సీసీ కెమెరాలు, అల్లారం సెట్స్ సరిగా పనిచేసేలా చూసుకోవాలని డిఎస్పీ జి. రాజేంద్రప్రసాద్ మంగళవారం మండలంలోని అన్ని బ్రాంచ్‌ల మేనేజర్లతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బ్యాంకుల దగ్గర దొంగత నాలు జరగకుండా ఉండేందుకు గాను అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాలు, అలారం సిస్టమ్ అన్ని వేళలా సక్రమం గా పనిచేసేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు మరియు పట్టణ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి పాల్గొన్నారు.

# తెలుగు కవితకు కొత్త పరిమళాలను అందించిన కవి సి.నా.రే.



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తెలుగు కవితకు కొత్త పరిమళాలను అందిం చిన అద్వితీయ అభ్యుదయ కవి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి అని కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో డాక్టర్ సి.నారాయణరెడ్డి 94వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవిత్వంలో డాక్టర్ సి.నారాయణరెడ్డి విరాణ్మూర్తి అని సరళము సులు భము అయిన పదజాలంతో దాదాపు 3000 సినిమా పాటలు రాసి తెలుగు ప్రజల హృదయాలను దోచుకున్నారని అవి ఎప్పటికీ మన మనసుల్లో నిలిచి ఉంటాయని అనేక పదవులు అలంకరించిన ఆయన సామాన్య కవులకు చెరు వులో ఉండేవాడిని నా పుస్తకం" సాగించు నీపయనం " కు ముందుమాట రాశారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తవ్వ సురేష్, విద్య శాఖ రిటైర్డ్ విద్యాధికారి గడియా రం వెంకటేశ్వర్లు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీ

### పత్రాలు తప్పనిసరి - డ్రైవింగ్ పై అవగాహన
### ఎస్సై పెద్ద ఓబన్న



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కడప తాడిపత్రి జాతీయ రహదారి గణేష్ పురం బస్టాండులో జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు విస్తృతంగా వాహనాల తనిఖీలు పోలీస్ సిబ్బందితో కలిసి చేపట్టిన వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని డ్రైవింగ్ చేసే వ్యక్తికి లైసెన్స్ ఉండి వాహనాలకు ఆర్సి, ఇన్సూ రెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ లాంటి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తనిఖీ లు చేశారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిబంధనలు పాటించడమే రోడ్డు ప్రమాదాలను నివారించడంలో కిలకమని అన్నారు, ప్రతి ఒక్కరూ తగిన పత్రాలు తీసుకొని జాగ్రత్తగా ప్రయాణించాలని లేదంటే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, పత్రాలు లేని వాహనాలకు జరిమానా వేశారు, అలాగే వాహనదారులకు చట్టపరమైన అవగాహన కల్పించేలా ఎస్సై పెద్ద ఓబన్న మృదువైన తీరుతో మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ మీరు ఇంటికి సురక్షితంగా చేరుకోవాలి అనే దృష్టితోనే మేము ఈ తనిఖీలు చేస్తున్నామని మీ కుటుంబం ఎదురుచూస్తుంది అనే భావనతో చట్టా న్ని గౌరవించి తగిన జాగ్రత్తలతో వాహనాలు నడుపుతూ వెళ్లాలన్నారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలో నీ అంబేద్కర్ సర్కిల్లో మంగళవారం సిఐ ఓబులేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు, నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగిస్తున్న వారికి చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఎస్సై రాజరాజేశ్వర్ రెడ్డి తనిఖీలు చేసి జరిమానాలు విధించారు, చరవాణిలో మాట్లాడుతూ బండి నడపడం ఒకే వాహనంల పై ముగ్గురు ప్రయాణించడం సరైన ధ్రువపత్రాలు లేని వాహన దారులపై కేసులు నమోదు చేశారు, చిన్నపిల్లల చేతికి వాహనాలు ఇవ్వడము ఎటువంటి రికార్డులు లేకుండా వాహనాల నడపకూడదని ఆయన తెలిపారు,

# రామన్నతలపల్లి గ్రామంలో టాక్టర్ కిందపడి వ్యక్తి మృతి



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని రామన్న తలపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన బకీనేని చిన్న రాముడు (66) అతని భార్య నాగలక్ష్మమ్మ, అతనికి ముగ్గురు కుమారులు, అతను వ్యవసాయం చేసుకుం టూ జీవిస్తుండగా మంగళవారం మధ్యాహ్నం 2:00 గంటల టైంలో తన ఇంటి వద్ద మట్టి అవ సరం కొరకై అదే గ్రామానికి చెం దిన పోచం రెడ్డి వీరాంజనేయ ౦రెడ్డి యొక్క టాక్టర్ ను తీసుకొని మైనస్ వద్ద ఒక్కడే ట్రాక్టర్‌ను నడుపు కుంటూ వెళ్ళాడు ఒక్కడే మట్టిని తవ్వుకొనిలోడు చేసుకొని వస్తూ ఉండగా రామన్నతులపల్లి గ్రామానికి దగ్గర్లో డౌన్ మార్గంలో ట్రాక్టర్ అదుపు తప్పిం దని ఆలోచనలో చిన్న రాముడు ట్రాక్టర్ సీట్లో నుండి కిందికి దూకాడన్నారు. అతను దూక గానే టాక్టర్ ర్యాలీ టైరు చిన్న రాముడు తల మీద ఎక్కిపోయి నట్టు అతను అక్కడికక్కడే చనిపోయినట్టు తలపగిలినట్టు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న కన్నీరు మున్నీరయ్యారు.

### కన్నుల పండుగగా శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి

# జయంతి మహోత్సవాలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** స్వస్తిశ్రీ విశ్వవ సునామ సంవత్సర శ్రావణ శుద్ధ పంచమి మంగళవారం రోజున కన్నుల పండుగగా శ్రీ ఈశ్వరి దేవి మఠము నందు పూజ శ్రీ మఠాధిపతులు శ్రీ శ్రీశ్రీ వీర శివకుమార స్వాములవారి ఆధ్వర్యంలో కార్యనిర్వహణాధికారి శ్రీ బి. వి జగన్మోహన్ రెడ్డి పర్యవేక్షణలో కన్నుల పండుగగా శ్రీ శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి 322 వ జయంతి మహోత్సవాలు జరిగాయి. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై గణపతి హోమం ,కుంకుమార్చన హోమములు నిర్వహించారు. 108 కలశములతో మహిళా మణులు పురవీధుల గుండా బయలుదేరి శ్రీ మాత గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్నారు. అనంతరం శ్రీ ఈశ్వరీ దేవి మాత దర్శనం ప్రదక్షిణాలు విశేషంగా 108 కలశముల స్వప్ననాభిషేకం, పూర్ణాహుతి దేవీ హోమం, గుడి ఉత్సవం , సహస్ర దీపాలంకరణ, ఊయల సేవ గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం వచ్చిన భక్తులకు అల్పాహారం శ్రీ ఈశ్వరి దేవి భక్త బృందం, అనంతపురం జిల్లా కమలపాడు గ్రామం శ్రీ శాంతానంద రంగయ్య స్వాములవారి శిష్య బృందం ,మధ్యాహ్నం అన్నదానం ఉభయ దాతలు కడప జిల్లా బద్వేల్ వాస్తవ్యులు క్రీ శే ధర్మిశెట్టి కూరగాయల వెంకటయ్య ధర్మపత్ని ఆది లక్ష్మమ్మ కుమారులు ధరిమిశెట్టి వెంకటసుబ్బయ్య ధర్మపత్ని లక్ష్మీ, ధరిమిశెట్టి శ్రీనివాసులు రాయల్ ధర్మపత్ని శ్రీ దేవి వీరి కుమారులు వరుణ్ కుమార్ ,వీరేన్ కుమార్, చేతన్ కుమార్, తేజస్విని రాత్రికి అల్పాహారం దాతలు నంద్యాల జిల్లా మహానంది క్రాస్ రోడ్ దాడిశెట్టి బాలసుబ్రమణ్యం వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

### ఎస్సై తిరుపాల్ నాయక్
### బ్యాంక్ మేనేజర్లు, సిబ్బందికి పలు సూచనలు
### అన్ని బ్యాంక్‌లకు నోటీసులు పంపిణీ




**వేంపల్లె మేజర్‌న్యూస్:** బ్యాంక్, ఏటిఎమ్ ల నందు సిసి కెమెరాల నిఘా, అలారం, సెక్యూరిటీ గార్డు లతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై తిరుపాల్ నాయక్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేంపల్లెలోని అన్ని బ్యాంక్ లకు నోటీసులు పంపిణీ చేశారు. అలాగే పోలిసు స్టేషన్ నందు బ్యాంక్ మేనేజర్లు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం, తూముకుంట చెక్ పోస్టు ఎస్బిఐ బ్యాంక్ లో జరిగిన చోరి ఘటన గురించి వివరించారు. ఈ చోరీల నివారణ కోసం బ్యాంక్, ఏటిఎమ్ ప్రాంతాల్లో తగిన బధ్రతా తీసుకోవాలని సూచించారు. అనుమానస్పదమైన వ్యక్తులు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలల యాజమాన్యాలకు పి4 కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం

### బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్..



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలల యాజమాన్యాలకు పి4 కార్యక్రమం పై అవగాహన కార్యక్రమన్ని మంగళవారం బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజనల్ వారి కార్యాలయం నందు పిరెవిన్యూ డివిజన్ అధికారి వారి అధ్యక్షతన బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల యాజమాన్యాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదరిక నిర్మూలన కొరకై నిర్వహిస్తున్న పి4 కార్యక్రమం పై అవగాహన సదస్సు ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల యాజమాన్యాలకు పి4 కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసమావేశకార్యక్రమంలో మధ్యాహ్నం మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేటు పాఠశాల కళాశాల యజమానులు అదేవిధంగాబద్వేలు మరియు గోపవరం మండల విద్యాశాఖఅధికారులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే అరెస్టులు



**పులివెందుల క్రైమ్, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండల పరిధిలో వివిధ అసాంఘిక కార్యక్రమాలపై పోలీసులు జరిపినటువంటి దాడులలో అసాంఘిక దారులను అరెస్టు చేయడం జరిగింది వాటిలో భాగంగా నాటుసారి తయారీ కేంద్రాలపై మరియు జూదం ఆడుతున్న వారిపై ఆకస్మిక దాడులు నిర్వహించి పలువురిని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే వులివెల్ల గ్రామ పొలాలలో జూదం ఆడుతున్న అంకాలు ఇంకా ఐదు మందిని పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ అరెస్టు చేసి వారి వద్ద నుంచి ? 5440/-డబ్బులు సీజ్ చేసి వారి పైన కేసు నమోదు చేసినారు. పులివెందుల మండలం అచ్చువెల్లి గ్రామ పొలాలలో గల చెక్ డ్యామ్ కు సమీపమున ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నాటుసారా తయారు చేయుచున్నారనే సమాచారంతో పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ మరియు వారి సిబ్బంది కలిసి వెళ్లి తనిఖీ చేయగా అక్కడ నాటు సారా తయారు చేయుటకు సిద్ధముగా ఉంచిన సుమారు 1000 లీటర్ల సారా ఊటను నిలువ ఉంచగా దానిని డెస్ట్రాయ్ చేసినారు.లి ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎంల వద్ద సీసీ కెమెరాలు, అల్లారం సిస్టమ్ పని చేసేలా చూసుకోండి

### బ్యాంకు మేనేజర్లతో డీఏస్పీ జి. రాజేంద్ర ప్రసాద్,



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మైదుకూరు పట్టణం మరియు మండలం లోని అన్ని బ్యాంకుల దగ్గర సీసీ కెమెరాలు, అల్లారం సెట్స్ సరిగా పనిచేసేలా చూసుకోవాలని డిఏస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ మంగళవారం మండలం లోని అన్ని బ్రాంచ్‌ల మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బ్యాంకుల దగ్గర దొంగతనాలు జరగకుండా ఉండేందుకు గాను అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే సీసీ కెమెరాలు, అలారం సిస్టమ్ అన్ని వేళలా సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లు మరియు పట్టణ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి పాల్గొన్నారు.

# భారతదేశ అణు ఇంధన చక్రంలో యురేనియం ఒక ముఖ్యమైన మూలకం

### ఉస్మానియా విశ్వవిద్యాలయ భూగర్భ శాస్త్ర విద్యార్థులు. తుమ్మలపల్లె యుసిఐఎల్ ను సందర్శించిన విద్యార్థులు.



**వేముల, మేజర్‌న్యూస్:** భారతదేశ అణు ఇంధన చక్రంలో యురేనియం ఒక ముఖ్యమైన మూలకమని హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయ భూగర్భ శాస్త్ర విద్యార్థులు పేర్కొన్నారు.అణుశక్తి విభాగం డిఏఈ 75వ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో భాగంగా వేముల మండలం లోని స్థానిక తుమ్మలపల్లి వద్ద ఉన్నటువంటి యూసీఐఎల్ (యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)ను హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయ భూగర్భ శాస్త్ర విభాగ విద్యార్థుల బృందం మంగళవారం ఉదయం సందర్శించారు.అందులో భాగంగా యూసీఐఎల్ సీనియర్ అధికారులు విద్యార్థులకు హృదయపూర్వకంగా స్వాగతించి..దేశం యొక్క అణుశక్తి కార్యక్రమానికి కంపెనీ సహకారం యొక్క అవలోకనాన్ని అందించారు. అనంతరం యురేనియం మైనింగ్ మరియు ప్రాసెసింగ్ యొక్క కార్యాచరణ అంశాలపై విద్యార్థులకు క్లుప్తంగా తెలియపరిచారు.అలాగే ఈ సందర్శనలో గని స్థలం,ప్రాసెసింగ్ ప్లాంట్ మరియు పర్యావరణ నిర్వహణ సౌకర్యాల యొక్క గైడెడ్ టూర్ ఉన్నాయి.తుమ్మలపల్లె నిక్షేపం యొక్క భూగర్భ శాస్త్రం,ఆ ప్రదేశంలో ఉపయోగించే ప్రత్యేకమైన ఆల్కలీన్ లీచింగ్ టెక్నాలజీ మరియు స్థిరమైన మైనింగ్ పద్ధతులకు కంపెనీ నిబద్ధతను యూసీఐఎల్ నిపుణులు వివరించారు.దీంతో యురేనియం అన్వేషణ మరియు మైనింగ్ రంగంలో భౌగోళిక శాస్త్రాల ఆచరణాత్మక అనువర్తనాలపై విద్యార్థులకు విలువైన అంతర్దృష్టులను అందించారు.అధునాతన మైనింగ్ మరియు ప్రాసెసింగ్ టెక్నాలజీలను ఆచరణలో చూసే అవకాశాన్ని సందర్శకులు అభినందించడమే కాకుండా సులభతరం చేసినందుకు యూసీఐఎల్ మరియు డిఏఈ లకు ఉస్మానియా విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ విద్యా ఔట్రీచ్ చొరవ డిఏఈ యొక్క మైలురాయి 75వ సంవత్సర వేడుకల్లో భాగంగా విద్యాపరమైన నిశ్చితార్థం మరియు ప్రజా అవగాహన పట్ల యూసీఐఎల్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందనీ ఇది సైన్స్,విద్య మరియు జాతీయ అభివృద్ధి మధ్య సినర్జీని హైలైట్ చేస్తుందనీ కిసోర్ భగత్,సుమన్ సర్కార్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్జాద్ అలీ,ఎల్.రాజేష్,మోహన్ రెడ్డి,వాసుదేవ్ రెడ్డి,విజయ్ కుమార్,విపిన్ కుమార్ శర్మ,ఎన్.వి.రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐటి లో ఇన్నోవేటివ్ స్మార్ట్ ఎలక్ట్రిక్ వెహికల్స్ విత్ మ్యాట్ లాబ్ సొల్యూషన్స్ వర్క్ షాప్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బీటెక్ ఈఈఈ విద్యార్థులకు ఇన్నోవేటివ్ స్మార్ట్ ఎలక్ట్రిక్ వెహికల్స్ విత్ మ్యాట్ లాబ్ సొల్యూషన్స్ అనే అంశంపై రిసోర్స్ పర్సన్స్ శ్రీ అరుణ్ ప్రవీణ్ రాజ్( సీనియర్ ప్రాజెక్ట్ ఇంజనీర్ పాన్ టెక్ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్) మరియు కిరణ్ బాబు (ప్రాజెక్ట్ ఇంజనీర్ చే ఐదు రోజుల వర్క్ షాప్ ప్రారంభించబడినదని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. వర్క్ షాప్‌లో భాగంగా రిసోర్స్ పర్సన్స్ భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వెహికల్ డిజైన్ సిమ్యులేషన్ గురించి వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్ రెడ్డి కోఆర్డినేటర్ మనోజ్ అధ్యాపకులు పాల్గొన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డిలు మాట్లాడుతూ వర్క్ షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీదేవి భూదేవి ఆలయంలో భాగవతపఠనం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం కసనూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మంగళవారం మొదటిరోజు భాగవత పఠనం విజయవంతంగా ప్రారంభమైంది. వాటిలో భాగంగా ముందుగా ఉదయాస్తమాన స్వామివారికి విశేష పూజలు ప్రత్యేక అలంకారంలో స్వామి వారు భక్తుల దర్శనమిచ్చారు. ఈ భాగవతం కార్యక్రమంలో పులివెందుల భాగవత భక్త సమాజం నిర్వహనలో దాతలు గ్రామస్థుల అధ్యర్యంలో భాగవత సప్త హ పఠనం శ్రవణం యజ్ఞం కొనసాగుతున్నది. ఈ కార్యక్రమం లో భాగవత పండితులు పాల్గొని విజయ వంతం చేయాలని నిర్వహుకులు కోరారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

# హరిహరపుత్ర అయ్యప్ప జన్మ నక్షత్రాన ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని పార్లపల్లి రోడ్డు సమీపాన కోతి సమాధి వద్ద కొలువై ఉన్న హరి హరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో గురు స్వామి వెంకటరామిరెడ్డి ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఉత్తరా నక్షత్ర జన్మదినాన్ని పురస్కరించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమా స్వామి వారికి పంచామృతాభిషేకం సహస్రనా మార్చన కర్పూర హారతులు తదితర కైకరియా పూజాల అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు గురుస్వామి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి జన్మ దిన నక్షత్రాన స్వామివారికి విశేష పూజలు నిర్వహించడం జరుగుతోందని, మంగళవారం నాగ పంచమి గరుడ పంచమి ప్రతి ఒక్కరికి శుభాలు కలగాలని, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అయ్యప్ప స్వామి దీవెనలు అందించారు. రానున్న కార్తీక మాసాన్ని పురస్క రించుకుని అయ్యప్ప మాల ధారణ భక్తులు పెద్ద సంఖ్యలో ధరించ బోతున్నారని అందుకు కావలసిన ఆలయంలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసా దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అందుబాటులోకి టిటిడి కళ్యాణ మండపం

## – అసంపూర్తి పనులు ప్రారంభం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ వైఫల్యాల కారణంగా 6 ఏళ్ల నుంచి వినియోగంలోకి లేని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 20న టిటిడి పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డిని కలిశామని, టిటిడి కళ్యాణ మండపాన్ని తెరిపించాలని కోరామన్నారు. దీంతో అధికారులు అసంపూర్తిగా నిలిచిపోయి ఉన్న పనులను ప్రారంభించారన్నారు. పనులు పూర్తైన వెంటనే కళ్యాణ మండపం అందుబాటులోకి తెస్తామన్నారు. ఇది ఎంతో శుభ పరిణామం, కూటమి ప్రభుత్వతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతుసుమన్, సునీల్, రవియాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలి

## విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయ ప్రధంచేయాలి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురు మోహన్ రెడ్డికి వినతి పత్రం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలనీ పులివెందుల లోగొడపత్రాల విడుదల మంగళవారం పులివెందుల విద్యుత్ కళాక్షేత్రం నందు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికు ల సమస్యలపైన గోడపత్రాలు తెలియ జేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురు మోహన్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడమైనది. ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ, ఆగస్టు 7వ తేదీన చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయ ప్రధం చేయాలని 29 7- 2025 వ తేదీ మంగళవారం ఉదయం 12:30 గంటలకు నందు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) . ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు , జిల్లా నాయకులు గఫూర్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కోటి రూపాయలు ఇన్సూరెన్స్ కార్మికులకు ఇవ్వాలి ఆగస్టు 8వ తేదీన చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయప్రదం చేయలని, గత 20 ,25 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని అలాగే 2022 పిఆర్సి అరియర్స్ ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని అలాగే కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలని ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ వినియోగించాలని అలాగే కార్మికులకు అనారోగ్యం పాలైన యాక్సిడెంట్ గురైన ఉచితంగా అన్లిమిటెడ్ హెల్త్ కార్డులను కార్మికులకు ఇవ్వాలని అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కానందున ఆగస్టు 8వ తేదీన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్క్ వచ్చింది సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఈ ఆందోళన పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని చెప్పి కోరుతున్నాము . వేంపల్లి సబ్ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కమిటీ సబా డివిజన్ కమిటీ అధ్యక్షులుగా సి సిద్ధారెడ్డి కార్యదర్శిగా చంద్రారెడ్డి ఉపాధ్యక్షులుగా నాగభూషణం రెడ్డి, ఇసి గంగిరెడ్డి, కె. రవికుమార్ రెడ్డి, సహయ కార్యదర్శి గా సాయి రాంరెడ్డి, గంగాధర్, భాస్కర్, ట్రెజరర్ పి. భాస్కర్ బాబు , కమిటీ సభ్యులు రవి, రామచంద్రారెడ్డి, భక్తవత్సల్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మహీర్ ఆలీ. విష్ణువర్ధన్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో యునైటెడే ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పులివెందుల డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జునెడ్డి కార్యదర్శి హరినాథ్ రెడ్డి పులివెందుల సబ్ డివిజన్ కార్యదర్శి చంద్రమౌళి, వేంపల్లి సబ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సిద్ధారెడ్డి చంద్రారెడ్డి విద్యుత్ కార్మికులు మధుసూదన్ శేఖర్ మస్తాన్వలి గణేష్ అమర్నాథ్ రెడ్డి కుమార్ రెడ్డి బాలు మహేశ్వర్ రరెడ్డి దామోదర్ రెడ్డి రవీంద్ర అరుణ్ కుమార్ రెడ్డి గోపాల్ రెడ్డి మహీర్ తదితరులు పాల్గొన్నారు.

# గండ్రంగి జాతి వానరం మృతి బాధకరం

## – ప్రత్యేక పూజలు, అంత్యక్రియలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** గండ్రంగి జాతి వానరం ప్రమాదవశాత్తు మృతి చెందడం బాధకరమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక సాయిబాబా ఆలయంలో ఆ వానారానికి ప్రత్యేక పూజలతో అంత్యక్రియలు చేశారు. అరుదుగా కనిపించే ఈ వానరులు చాలా కాలం తర్వాత వేంపల్లెలో మనుషులు ఇచ్చే ఆహార పదార్థాలను తీసుకుంటాయని, ఎంతో సక్యతతో మెలిగేవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మణిగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, ఆలయ ప్రతినిధి శివయ్య, భక్తులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మత్తులో పడకండి జీవితాన్ని నాశనం చేసుకోకండి

## డి.ఎస్.పి మురళి నాయక్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** డ్రగ్స్ మత్తులో యువత పడకండి జీవితాలు నాశనం చేసుకోవద్దని, యువత దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు తయారుచేసిన అమ్మిన, దిగుమతి చేసుకున్న, నార్కో టిక్ డ్రగ్స్ మరియు సైకో ట్రాఫిక్ ప్రత్యా మ్నాయ పదార్థాలు కలిగిన వాటిని ఉపయోగించిన చట్ట ప్రకారం నేరమవు తుందని, ఇందుకు ఆరు నెలలు జైలు శిక్ష, 10,000 జరిమానా విధించడం జరుగుతుందని,గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని, కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. యువత పురోగతికి, భావి జీవితానికి అవరోధంగా నిలు స్తూన్న మాధక ద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించ డానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సూచనలు సలహాలు అందించారు.

# ఆటో డ్రైవర్లకు ఇబ్బందులు కలగకుండా చూస్తాను

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందులల లో ఆటో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్న విషయం గురించి పులివెందులలో పాత ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుంచి వెళ్లేదారి వన్ వే చేయడం వలన ఆటో డ్రైవర్లకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఈ విషయం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి దగ్గరికి ఆటో డ్రైవర్లు వెళ్లి తమ బాధను చెప్పుకోవడం జరిగింది. ఆటో డ్రైవర్ల విషయం విని తక్షణమే మధుసూదన్ రెడ్డి ఆటో డ్రైవర్లను డీఎస్పీ మురళి నాయక్ దగ్గరికి అందరినీ పిలిపించి ఆ సమస్యను పరిష్కరిష్కరించవలసిందిగా డీఎస్పీ ని మరియు ట్రాఫిక్ సిఐ హాజీవలి ని కలిసి ఆటో డ్రైవర్ ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యమీద పోలీస్ అధికారులు కూడా సానుకూలంగా స్పందిస్తూ . ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఆటో వాహనానికి సంబంధించి రికార్డులు తమ వద్ద ఉంచుకోవాలని, మద్యం సేవించి ప్రయాణికులు ఎక్కించుకోరాదని, సూచనలు సలహాలు అందిస్తూ వారికి అన్యాయం చేసే విధంగా చూస్తానని ఆటో డ్రైవర్లకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మాటల మాయతో ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

**పథకాలపై కాలయాపన తప్ప ఏమీ లేదు - అభివృద్ధి కార్యక్రమాలు కేవలం సమావేశాల్లోనే పరిమితం - వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాలనలో ప్రజల శ్రేయస్సు మర్చిపోయి, మాటల మాయతో కాలయాపన చేస్తోన్న కూటమి ప్రభుత్వాన్ని వైయస్ఆర్ జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసింది. పథకాలను అమలు చేయక, ప్రగతికి అడ్డుపడుతోంది," అని ఆయన మండిపడ్డారు.

## చిత్తశుద్ధిలేని పాలన:

ప్రజలకు నేరుగా ప్రయోజనం కలిగే పథకాలపై సరైన దృష్టి లేకుండా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. "అభివృద్ధి కార్యక్రమాలు కేవలం సమావేశాల్లోనే పరిమితమైపోయాయి. మాటలకే పరిమితమైన హామీలు నేడు ప్రజలకు ఆర్థికంగా, సామాజికంగా చేటు చేస్తున్నాయి," అని శశికాంత్ రెడ్డి అన్నారు.

## కూటమి అనేది కేవలం అధికారం కోసమే:

విభిన్న పార్టీల మద్దతుతో ఏర్పడిన ఈ కూటమి అధికారాన్ని దక్కించుకోవడానికే పరిమితమై, ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. "ఇది దగా కోరు ప్రభుత్వం. ప్రజల సంక్షేమం అనే అంశం వారి ప్రాధాన్యతలలో లేదనే తేటతెల్లమవుతోంది," అని ఆయన పేర్కొన్నారు.

## పథకాలపై కాలయాపన:

పింఛన్ జాబితాల నూతనీకరణ, విద్యుత్ సబ్సిడీ వంటి కీలక ప్రభుత్వ పథకాల అమలులో వాయిదాలు, అక్ర మాలు వెల్లివిరుస్తున్నాయని ఆరోపిం చారు. "ఇది నిర్వీర్యమైన పాలనకు నిదర్శనం. ప్రతి అంశంలో ప్రజల నన్నదే కాకుండా, అస్తవ్యస్తతను ఏర్ప రిచే విధంగా వ్యవహరిస్తున్నారు," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజలు గమనించాలి:

ఈ ప్రభుత్వం మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతుందని, ప్రజలు దీన్ని గమనించి, తగిన నిర్ణయం తీసుకో వాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. "అసలు కూట మి అనే భావన ప్రజల ప్రయోజ నాల కోసం కాకుండా, రాజకీయ లబ్ధి కోసమే రూపు దిద్దుకుంది,"అని వ్యాఖ్యా నించారు.

# వరి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించండి

**- మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి**




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతులు వరి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గోకులాపురం గ్రామంలో ఖరీఫ్ సీజన్ లో సాగు చేసే వరి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని, ముఖ్యంగా వరి పైరకు ముందు పచ్చి రొట్టె ఎరువులు అయినా జీలుగలు, జనుము, పిల్లి పెసర వేసుకొని పొలంలో కలయ దున్నడం ద్వారా 25 శాతం ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చు,అధిక మోతాదులో యూరియా వాడరాదు ఒక ఎకరాకు వరి పైరు పంటకాల మొత్తం కేవలం 90 కేజీల యూరియా వాడవలెనని నాటే సమయంలో అనగా చివరి దుక్కిలో లో సింగిల్ సూపర్ ఫాస్ట్ గాని డి ఏ పి ఎరువు ను ఎకరాకు ఒకటిన్నర బస్తా చొప్పున వేసుకున్న ట్లయితే సరిపోతుందని తెలిపారు. చివరి సమయంలో జింగ్ సల్ఫేట్ ఎకరాకు 20 కిలో మరియు పొటాష్ అనే ఎరువును వరి పైరుకు తప్పకుండా ఎకరాకు 50 కిలోలు చొప్పున వాడవలెను వరి పైరుకు తప్పకుండా బీమా చేసు కోవా లని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది




**చాపాడు మేజర్‌న్యూస్ :** పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వ్యవసాయ అధికారి దేవి పద్మాలత అన్నారు. మంగళవారం ఎన్.ఓబయపల్లి మరియు అయ్యవారిపల్లి గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాపాడు వ్యవసాయ అధికారి దేవి పద్మలత పాల్గొని రైతులకు వరి నారుమళ్ళకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, విత్తన శుద్ధి ఆవశ్యకత మరియు నాట్లు వేయునప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎరువుల యాజమాన్యం ,నీటి యాజమాన్యం మొదలగు అంశముల గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను పీఎం కిసాన్ -అన్నదాత సుఖీభవ, పి ఎం ఫ్ బి వై పంటల బీమా, మినీ కిట్లు, సూక్ష్మ పోషకాల పంపిణీ వివరాలు ,ఈ-పంట నమోదు యొక్క ఆవశ్యకత గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల యొక్క నారుమల్లను మరియు నాట్లు వేసిన పొలాలను సందర్శించడం జరిగింది. అయ్యవారిపల్లి గ్రామంలో నారుమడిలో సీడ్లింగ్ బ్లైట్ గుర్తించడం జరిగింది. దాని నివారణకు ఒక లీటర్ నీటిలో 0.5గ్రామముల కార్బండాజమ్ గుళికలు సిఫారసు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త మానస కృషి విజ్ఞాన కేంద్రం , అగ్రికల్చర్ ఆఫీసర్ పద్మజ, రైతు శిక్షణ కేంద్రం కడప, స్వప్న ఏఈవో అంజలి . ఓబయపల్లి,ల, అయ్యవారిపల్లి విఏఏ లక్ష్మి ప్రసన్న, గ్రామ సర్పంచి మరియు రైతులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులను పి4 కార్యక్రమం మార్గదర్శకులుగా రిజిస్ట్రేషన్ నుంచి మినహాయించండి

**యునైటెడ్ వెల్ఫేర్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్(యు డబ్ల్యు జి ఇ ఎ 236/24)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్టేటి సిద్దేశ్వర రెడ్డి.**



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని ఎగువ తంబళ్లపల్లె సచివాలయంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి సిద్దేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులు.. నెలకు 30 వేల చాలి చాలని జీతం.. నెల చివరలో అప్పులు చేసుకోవడం.. ఒకటో తారీఖు జీతాల కోసం ఎదురు చూపులు.. అలాంటి సగటు సచివాలయ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం పి 4 కార్యక్రమం లో భాగంగా పేద కుటుంబంను దత్తత తీసుకొనే మార్గదర్శకులు గా రిజిస్ట్రేషన్ చేసుకోమని మండల అధికారుల ద్వారా ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం.. 30 వేల జీతం తీసుకొనే ఉద్యోగస్తుడు రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పేద కుటుంబం ను దత్తత తీసుకోగలిగే సంపన్నుడా...ఆలోచన చేయమని కోరుతున్నాము.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తియినా ఉద్యోగులకు మధ్యంతర భృతి లేదు, పెండింగ్ లో ఉన్న ఒక డి ఎ అయినా ఇవ్వలేదు..ఉద్యోగం లో చేరి 5 సంవత్సరాలు గడిచినా సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు లేవు...ఒక రూపాయి జీతం పెరగకపోయినా ఆర్థిక అంశం తో ముడిపడిన పి4 కార్యక్రమం లో సచివాలయ ఉద్యోగులను భాగస్వామ్యం చేయమనడంతో తీవ్ర ఆవేదన చెందుతుతున్నారు.. కావున సచివాలయ ఉద్యోగులను పి4 మార్గదర్శకులు గా రిజిస్ట్రేషన్ నుంచి మినహాయించవలసిందిగా ప్రభుత్వం నకు విజ్ఞప్తి చేస్తున్నాము..లేదంటే లక్ష ముప్పై వేల గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులు ఐక్య కార్యాచరణ తో ముందుకు వెళ్తామని వారు అన్నారు

# సంకల్పబలంతో ఏదైనా సాధ్యమే

**ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** జీవితంలో తాను ఎంచుకున్న గమ్యాన్ని చేరుకోవాలంటే దీక్ష, కృషి, పట్టుదల,క్రమశిక్షణతో పాటు సంకల్ప బలం ఉండాలని ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. మంగళవారం ఎస్ కె ఆర్ అండ్ ఎస్ కె ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంగ్ల శాఖ వారి ఆధ్వర్యంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ప్రసంగిస్తూ తన వీధి బడి చదువు నుండి విశ్వవిద్యాలయ ఆచార్యుల వరకు ఎదిగిన వైనాన్ని చెబుతూ నా బాల్యమంతా అపజయాల పరంపరేనని, వివాహ సమయానికి డిగ్రీ కూడా పూర్తి చేయలేకపోయానని, వివాహానంతరమే డిగ్రీ, బిఈడి, పీజీ, పీహెచ్డీ పూర్తి చేశానని, దానికి ప్రధాన కారణం నా నిరంతర శ్రమే అని అన్నారు. జీవితంలో విజయాన్ని సాధించాలని తపన ఉన్నవారికి తగిన విధంగానే మార్గాలు దొరుకుతాయని, అలాంటి తపన లేకుండా ఎన్ని గ్రంథాలు తిరగదోడిన, ఎంతమంది మహనీయుల విజయగాథలు చదివిన ఎలాంటి ఫలితం ఉండదన్నారు. మన లక్ష్యాన్ని చేరుకొనే మార్గం లో అనేక అవరోధాలు, ఆటంకాలు ఎదురవుతాయని, వాటిని అధిగమించి నిలకడగా, క్రమం తప్పకుండా కృషి చేస్తే ఫలితం సాధిస్తారని అన్నారు. మీ లక్ష్య సాధన సమయంలో మిమ్మల్ని చూసి ఇతరులు ద్వేషిస్తున్నారంటే మీరు అభివృద్ధి చెందుతున్నారని అర్థం చేసుకోవాలన్నారు. మీకంటే గొప్ప వారికి మిమ్మల్ని విమర్శించే సమయం ఉండదని, మీరు చేసే పనులను అదే పనిగా విమర్శిస్తున్నారు అంటే వారు మీ స్థాయికి రాలేదని, అలాంటి వారి మాటలను లెక్కచేయకుండా మీరు చేసే పని పైనే దృష్టి కేంద్రీకరించాలన్నారు. ముఖాముఖి కార్యక్రమం లో విద్యార్థినులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. అనంతరం మల్లికార్జున రెడ్డిని కళాశాల వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ వి సలీం భాష, ఆంగ్ల శాఖ విభాగాధిపతి పి సుజాత, కే నమ్రత, బి కేశవరెడ్డి,జిపి ఆశాలత, జి అజంతుల్లా, తెలుగు శాఖ అధ్యాపకురాలు ఎన్వి నాగసుధారాణి, విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బద్వేల్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుఆకస్మిక తనిఖీ జి.సి.డి.ఓ

**విద్యార్థులకువొకేషనల్ ఎడ్యుకేషన్‌ను అందించడానికి ప్రత్యేక క్లాసులను కేటాయించాలి - పాఠశాల నందుల్యాబ్ సౌకర్యాలను మెరుగుపరచుకోవాలి - జి.సి.డి.ఓ.దార్ల రూత్ ఆరోగ్య మేరి**



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మంగళవారం వైఎస్ఆర్ కడప జిల్లా జి.సి.డి.ఓ. మరియు జిల్లా వొకేషనల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ దార్ల రూత్ ఆరోగ్య మేరి జిల్లా ఆకస్మికంగా సందర్శించారు. ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ రామయ్య తో సమావేశమై పాఠశాల స్థితిగతులు, విద్యార్థులు, సౌకర్యాలు తదితర విషయాలను సమీక్షించారు. పాఠశాలలోని క్లాసులను పరిశీలించి విద్యపై ఉపాధ్యాయులు తీసుకున్న చొరవ గురించి ఆరా తీశారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాఠశాలలో విద్యనుఅభ్యసించడం వల్ల జిల్లాలోనే పెద్ద పాఠశాలగా ఉన్న ఈ విద్యాసంస్థ జిల్లాలోని అన్ని పాఠశాలల కంటే విద్యలో పురోగతి సాధించి ముందుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం వొకేషనల్ ట్రైనర్స్ అయిన బేరి సునీల్ కుమార్, ఎత్తపు వాసుదేవ రెడ్డి, మండ్ల అక్షయ్ కుమార్ లను పిలిచి, వారి వారి ట్రేడ్స్‌లో సాధించిన ప్రగతిని వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వొకేషనల్ ఎడ్యుకేషన్‌ను పూర్తి స్థాయిలో అందించడానికి క్లాసులను కేటాయించాలని సూచించారు. అదేవిధంగా, ల్యాబ్ సౌకర్యాలను మెరుగుపరచుకోవాలని వారినికోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, మేకల రామసుబ్బయ్య, బి. వెంకటసుబ్బయ్య, జి. ప్రకాష్ రావు, బి. నరసింహారెడ్డి, టి. తామస్ ఫ్రాన్సిస్ బాబు, కె. రామకృష్ణయ్య, ఎస్. దేవానందం తదితరులు పాల్గొన్నారు.

## తొట్టిగారిపల్లె , సురేంద్రనగర్ , గుంతపల్లెలో పీ 4 పైన వార్డ్ గ్రామసభలు నిర్వహించారు

### మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** తొట్టిగారిపల్లె , సురేంద్రనగర్ , గుంతపల్లె లో పీ 4 పైన వార్డ్ గ్రామసభలు మంగళవారం నిర్వహించినట్లు.మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి తెలిపారు. సమావేశానికి వార్డులోని ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ నరసింహ రెడ్డి మాట్లాడుతూ పీ-4 ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమన్నారుసంపద అధికంగా ఉన్న ఫ్యామిలీలు అట్టడుగున ఉన్న ఫ్యామిలీలకు సపోర్టుగా నిలబడటమే ఈ కార్యక్రమ ఉద్దేశం అర్హత కలిగి అర్హుల లిస్ట్ లో లేకుంటే నమోదు చేసుకొనుటకు సచివాలయం సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవచ్చు అనర్హులు ఎవరైనా ఉంటే జాబితానుండి తొలగించుకోవచ్చునన్నారుబి .ఈ సమావేశానికి గౌరవ ప్రజా ప్రతినిధులు మునిసిపల్ కమీషనర్ ,మునిసిపల్ మేనేజర్ , సచివాలయం సిబ్బంది , మెప్మా సిబ్బంది మరియు ప్రజలు హాజరయ్యారుబి .ఈ సమావేశానికి గౌరవ ప్రజా ప్రతినిధులు మునిసిపల్ కమీషనర్ ,మునిసిపల్ మేనేజర్ , సచివాలయం సిబ్బంది , మెప్మా సిబ్బంది మరియు ప్రజలు హాజరయ్యారు.

## రెండు గ్రామాలలో పోలం పిలుస్తోంది



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్** : మండల పరిధి లోని ఇల్లూరు , చిన్నదండ్లూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ. వి. నరసింహా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో కాలి బాటలు తూర్పు- పడమర దిశలలో ప్రతి 2మీటర్లకి 20 సెంటిమీటర్ ల దూరం ఉంచి మొక్కలు నాటుకోవడం వలన గాలి వెలుతురు బాగా తగిలి మొక్కల పెరుగుదలకి ఉపయోగకరం గా ఉంటుందని, అలాగే పురుగు మందులు మరియు ఎరువుల పిచికారీ కి అనుకూలంగా ఉంటుంది అని తెలిపారు. అలాగే ఈ కాలిబాటలు తీసుకోవడం వలన వరిలో సుడిదోమ రాకుండా నివారించ వచ్చు అని తెలిపారు. అదే విధంగా వరిలో నారుమడి వేసే ముందు భావిస్టిన్ 1 గ్రాము లేదా ఎం 45 మందును 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి విత్తనశుద్ధి చేసుకోవడం వలన నారుమడిలో వచ్చే తెగుళ్లను నివారించవచ్చు అని తెలిపారు. అదేవిధంగా నారుమడి వేసిన తర్వాత కార్బోఫురాన్ 3%+% గుళికలను పిచికారీ చేసుకోవడం వలన 20 రోజుల పాటు రసం పీల్చు పురుగులను నివారించవచ్చు అని తెలిపారు ఎరువాక కేంద్రం శాస్రవేత్త అంకయ్య గారు జింక్ సల్ఫేట్ ఎరువును 20 కేజీలు ఒక ఎకరం నకు దుక్కిలో వేసుకోవడం వలన పంట దిగుబడి పెరిగే అవకాశం వుంది అని తెలిపారు, అలాగే భూసార పరీక్షలు చేయించుకొని దానిని అనుసరించి ఎరువులు వేసుకోవడం వలన పెట్టుబడి ఖర్చు తగ్గి దిగుబడులు పెరిగే అవకాశం వుంది అని తెలిపారు, వరిలో నారు నాటే ముందు నారు కొనలు తుంచి నాటాలని, మరియు ఈ యొక్క నారును క్లోరో పైరిఫాస్ అనే మందును లీటర్ నీటికి 2.5మిల్లి లీటర్ల చొప్పున కలిపిన ద్రావణం లో ముంచి నాటు కోవడం వల్ల కాండం తొలుచు పురుగును నివారించ వచ్చు అని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి సుజన గారు మాట్లాడుతూ వరిలో ఘన జీవామృతం మరియు ద్రవ జీవామృతం వాడుకోవడం వలన ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు సాధించవచ్చు అని తెలిపారు.

# కడప హజ్ హౌస్‌ను వెంటనే సిద్ధం చేయాలి

### ఎం.ఎస్.వి రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానం ప్రకారం, నారా లోకేష్ వారి కడప పాదయాత్రలో మళ్లీ ఆ హామీని పునరుద్ఘాటించగా, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో నిర్మితమై,కానీ గత వైకాపా ప్రభుత్వం లో పూర్తిగా అవహేళనకు గురైన కడప హజ్ హౌస్‌ను పూర్తి చేసి ప్రారంభించడమే తన లక్ష్యమని స్పష్టంగా చెప్పారని ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ గుర్తు చేశారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి చెందిన వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న హజ్ యాత్రికులు విజయవాడకు ప్రయాణించడం చాలా కష్టమైన విషయ మన్నారు. ఈ నేపథ్యంలో కడప హజ్ హౌస్‌ను పూర్తిగా ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటామని నారా చంద్రబాబు , నారా లోకేష్ హామీ ఇచ్చార న్నారు.అయితే ప్రస్తుతం ఏపీ రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ యాత్రికులపై మౌనంగా ఒత్తిడి తీసుకువచ్చి విజయవాడనే ఏకైక ఎంబార్కేషన్ పాయింట్‌గా తీసుకోవాలని ప్రోత్సహిస్తుండడం బాధాకర మన్నారు. ఇది సీఎం చంద్రబాబు నాయుడుకి,మంత్రి లోకేష్ ల హామీలకు వ్యతిరేకంగా ఉండటమే కాకుండా, రాయలసీమ ముస్లిం సోదరులపై అన్యాయంగా ఉంటుందన్నారు. కాబట్టి హజ్ 2026 ప్రయాణం కడప హజ్ హౌస్ నుంచే ప్రారంభం కావాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా మన రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఉన్నారని, కేంద్రం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తోంది.ఈ నేపథ్యంలో కడప హజ్ హౌస్‌ను అధికారికంగా ప్రకటించి హజ్ యాత్ర కడప నుండే ప్రారంభించడం సాధ్యమైన విషయమే అన్నారు. సీమ ముస్లిం సమాజానికి న్యాయం చేయడం కోసం హజ్ 2026 నుండే కడప హజ్ హౌస్‌ను అధికారికంగా ఎంబార్కేషన్ పాయింట్‌గా ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సమైక్య వేదిక రాయలసీమ ఇన్చార్జి షేక్ అలీ షేర్, రాయలసీమ జనరల్ సెక్రెటరీ పఠాన్ రియాజ్ అలీఖాన్ పాల్గొన్నారు

## ట్రాక్టర్‌ను ఢీకొన్న స్కూటరిస్ట్

### ఒకరి మృతి, ఇంకొకరికి తీవ్ర గాయాలు

### హుటాహుటిన రిమ్స్ కు తరలించిన పెండ్లి మర్రి పోలీసులు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** మంగళవారం మధ్యాహ్నం 12:30 సమయంలో మండలంలోని బాలయ్య గారి పల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదంలో ( పులివెందులబి కడప ప్రధాన రహదారిపై) మండలానికి చెందిన నాదెండ్ల సుభాన్, పుల్లిర్పు హరి ఇరువురు నంది మండలం నుండి పెండ్లిమర్రి కి తమ బజాజ్ పల్సర్ బైక్ లో ( ఎపి 39 ఎఎస్ 6189) వస్తుండగా చీమల పెంట వైపు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీని ఢీకొట్టడంతో సుభాన్ అక్కడికక్కడే మృతి చెందగా, పుల్లిర్పు హరికి తీవ్ర గాయాలు కావడంతో అతనిని హుటాహుటిన కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు పెండ్లిమర్రి పోలీసు వారి సమాచారం.

## ప్రైవేటు ఆసుపత్రులలో డిఎంహెచ్ఓ తనిఖీలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కమిషనర్ ఆదేశాల ప్రకారం వైయస్సార్ కడప జిల్లాలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు పర్యవేక్షణలో ఏ ఆర్ టి/ సరోగసి యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్న కేంద్రాలను తనిఖీ చేశారు. కడప నగరం నందు లెవెల్- 2 మూడు, లెవెల్-1 రెండు జమ్మలమడుగు డివిజన్లోని లెవెల్-2 రెండు, లెవెల్ -1 ఒకటి, ఒకటి ఏ.ఆర్.టి. బ్యాంకు లను ఏఆర్టీ టీం తనిఖీలు నిర్వహించి అక్కడ పనిచేసే సిబ్బందిని రికార్డులను తనిఖీ చేసి వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సెంటర్స్ నందు ఎటువంటి తప్పిదములు జరిగిన చట్ట ప్రకారము శిక్షార్హులని డిఎంహెచ్ఓ డాక్టర్ కే. నాగరాజు తెలిపారు. అదేవిధంగా కడప జిల్లాలోని స్త్రీ వ్యాధి నిపుణులు ఉన్న హాస్పిటల్ అన్నీ ఏఆర్టీ లెవెల్-1 లో కూడా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ టీం నందు జమ్మలమడుగు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వి.డి గీత , గైనకాలజిస్ట్ డాక్టర్ రేఖా రావు, పెథాలజిస్ట్ డాక్టర్ భవ్య , డిప్యూటీ డెమో రమణమ్మ , డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కుమారి, మానిటరింగ్ కన్సల్టెంట్ పాలేశ్వరరావు పాల్గొన్నారు

# తువ్వపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని యస్.మైదుకూరు మండలంలోని తువ్వపల్లి రైతు సేవాకేంద్రం పరిధిలోని తువ్వపల్లి మరియు జాండ్లవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది.లూజు విత్తనాలను రైతులు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని తెలిపారు. జింక్ సల్ఫేట్, జిప్సం 50% సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే వచ్చే ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క రైతు సేవ కేంద్రంలో పంట నమోదు తప్పనిసారిగా చేయించు కోవాలని రైతులకు సూచించారు . మరియు ఇతర పథకాల గురించి రైతు సేవాకేంద్రం అందించే సేవలు గురించి వివరించారు. వరి నారు నాటుటకు వారం రోజుల ముందు సెంటు విస్తీర్ణముకు 160 గ్రాములు చొప్పున కార్బోఫురాన్ గుళికలు వేసుకోవాలని.రసం పీల్చు పురుగులు, ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు నివారణ జరుగుతుందని అలాగే కాలి బాటలు, నారు కొసలు తుంచి నాటడం, గట్ల వెడల్పు పెంపు, జింక్, పొటాష్ వాడకం, నత్రజని సమతుల వాడకం వంటి అంశాలపై రైతులకు వివరించడం జరిగింది. అలాగే.80% సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించడం జరిగింది. పకృతి వ్యవసాయ సిబ్బంది ద్రవ జీవామృతం తయారు చేసుకునే విధానాన్ని డెమో ద్వారా చూపించడం జరిగింది . నాలుగు కేజీల మినీ కిట్స్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని



ఆసక్తి కలిగిన రైతులు మండల వ్యవసాయ అధికారిని సంప్రదించా లని తెలియపరిచారు, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ తరపున ఉండే స్కీమ్స్ గురించి వివరించి, ఎవరయినా కొత్తగా పండ్ల తోటలు నాటి ఉంటే ఏరియా ఎక్స్పన్షన్ స్కీం ద్వారా లబ్ధి పొందుటకు సలహాలు ఇచ్చారు.పసుపు, ఉల్లి, మినుము పంటలకు ఇన్సూరెన్స్ చివరి తేది జూలై 31 అని తెలిపి, రైతు సేవా కేంద్రాల ద్వారా క్రాప్ సోన్ సర్టిఫికెట్ పొంది ఇన్సూరెన్స్ కట్టుకోవాలని రైతులకు తెలియచేశారు. జాండ్లవరంలోసాగుచేసిన గోరుచిక్కుడు పంటను పరిశీలించి బూడిద తెగులు నివారణ కోసం వెట్టబుల్ సల్ఫర్ పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. పకృతి వ్యవసాయ సిబ్బంది బీజామృతం తయారుచేసి విత్తనశుద్ధి చేసుకునే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ. ఈ.బాల గంగాధర్ రెడ్డి బిటిఎం పూర్ణచంద్ర, రైతు సేవా కేంద్రం సహాయకులు ఎం.సిద్ధమ్మ మరియు గ్రామ రైతులు హాజరు కావడం జరిగింది.

# కనురమనీయంగా దుర్గాదేవి సన్నిధిలో మంగళ గౌరీ వ్రతం

## ప్రధాన అర్చకులు ప్రదీప్

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసి ఉన్న శ్రీ దుర్గా దేవి ఆలయ సన్నిధిలో ప్రధాన అర్చకులు ప్రదీప్ ఆధ్వర్యంలో మంగళవారం మంగళ గౌరీ వ్రతాన్ని కనురమనీయంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానఅర్చకులు ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ శ్రావణమాసం ఆరబం సందర్భంగా మొదట వచ్చే శ్రావణ మంగళవారం అమ్మవారిని ఎంతో ప్రీతికరమైన రోజు అని ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో మంగళ గౌరీ వ్రత%శీ% పూజలు నిర్వహించాలనే సంకల్పంతో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకంగా అమ్మవారికి సంబంధించిన పూజ సామాగ్రి సంబంధించి ప్రత్యేక ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. శ్రావణ మాసంలో మొదట వచ్చే మంగళవారం రోజు పుణ్య స్త్రీలు మాంగల్యముతో భర్త అష్టైశ్వర్యాలతో వర్ధిల్లి వారి సంతానం అభివృద్ధి చెందాలని సంకల్పంతో నియమనిష్టలతో మంగళ గౌ రీ వ్రతం లో పాల్గొని పూజల నిర్వహిస్తే ఆ ఇంట్లో లోని అష్ట కష్టాలు తొలగిపోయి కుటుంబమంతా సఖ్యతతో ఆనంద ఉత్సవాల నడుమ ధనాభివృద్ధి తో పెంపొందించి ముందుకు సాగుతారు అన్నారు. ఆలయ సన్నిధిలో మంగళగౌరి వ్రతం సందర్భంగా దేవతా అమూల్య దుర్గాదేవి అమ్మవారిని ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ సూర్యోదయపురం నుంచి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని తామర కు ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం పూజా కార్యక్రమాలు



అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంగళ గౌరీ వ్రతంలో పాల్గొనేందుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రధాన అర్చకుడు మంత్రాచార్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలుమంగళ గౌరీ పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పూజలో పాల్గొన్న మహిళలకు పూజా కార్యక్రమాలను అమ్మవారి తీర్థప్రసాదాలతో అక్షర చేసిన కుంకుమ వారికి ఈ పూజ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కాయా కర్పూరం అందజేసి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గండి శ్రావణ ఉత్సవాలకు విచ్చేయండి

– గండి శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం పాలక మండలి

– మాజీ సిఎంకు ఆహ్వానం



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం శ్రావణ మాస ఉత్సవాలకు విచ్చేయాలని మాజీ సిఎం, పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డిని దేవస్థాన పాలక మండలి సభ్యులు ఆహ్వానం పలికారు. మంగళవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ సిఎం ని కలిశారు. అనంతరం శ్రావణమాస ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరిగే స్వామి వారి ఉత్సవాల్లో ఐదు శనివారాల్లో ప్రత్యేక పూజలు, వివిధ విశేష కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా స్వామి ఉత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు పటిష్టమైన తగు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ ఉత్సవాలకు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆహ్వానం పలికినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండి దేవస్థానం అర్చకుడు రాజాస్వామి, పాలకమండలి సభ్యులు బిందు సాగర్, మధు, బ్రహ్మానందరెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

– మున్సిపల్ ఛైర్ పర్సన్ భీముని పల్లె లక్ష్మీదేవి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక మునిసిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు నేడు అత్యవసర సమావేశం జరుగుతుందని మునిసిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో అజెండా లోని అంశాలపై ప్రధానంగా చర్చ జరుగుతుందని తెలిపారు. కావున కౌన్సిలర్లు, అధికారులు, కో ఆప్షన్ మెంబర్లు పాల్గొనాలని వివరించారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మర్యాదపూర్వకంగాకలిసిన సింగసాని గురు మోహన్



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగళగిరి తాడేపల్లి ప్యాలెస్ లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి సింగసాయని గురు మోహన్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి పట్టు శాలువతో ఆయనను సత్కరించారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాపై నమ్మకంతో వైఎస్ ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు .అనంతరం రాష్ట్రస్థాయిలో వైసిపి పార్టీ కోసం కార్యకర్తల సమస్యలు పరిష్కరించుట కొరకు సాయి శక్తుల కష్టపడి పని చేస్తానని కార్యకర్తలకు ఎలాంటిఆపద వచ్చిన నా దృష్టికి తెలిసిన వెంటనే వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి తెలిపానన్నారు. అనంతరం పార్టీ పురోగతి సాధించేందుకు ప్రస్తుత కోటను ప్రభుత్వం లో భయభ్రాంతులకు గురవుతున్నారు అని పార్టీ కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా ఎంపీ అవినాష్ రెడ్డి కడప మేయర్ సురేష్ బాబు ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా వారి సూచనల మేరకు కార్యకర్తల కోసం నిరంతరం కష్టపడతానన్నారు.

## వైయస్ జగన్ రెడ్డిని వివాహానికి ఆహ్వానించిన వైసీపీ నేత ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తన కుమార్తె వివాహానికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ఆహ్వానించారు. మంగళవారం శంకర్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం విజయవాడ తాడేపల్లి లోని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆఫీస్ నందు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి తన కుమార్తె ఇరగంరెడ్డి ఐశ్వర్య, అల్లుడు అమ్మిరెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డి ల పెండ్లి ఈనెల, మూడో తేదీ జరుగుతున్నందున వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రికను అందజేసినట్లు ఆయన తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తప్పకుండా పెళ్లికి హాజరు అవుతానని తెలిపారని శంకర్ రెడ్డి తెలిపారు. వైయస్ జగన్ రెడ్డి ని కలిసిన వారిలో వైయస్సార్ పార్టీ నాయకులు అమ్మిరెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, ఇరగం రెడ్డి నరసింహారెడ్డి,అమ్మిరెడ్డి రమణారెడ్డి (చిన్నా) తదితరులు ఉన్నారని ఆయన తెలిపారు.

## విద్య వ్యవస్థలో మార్పు

పీఎం శ్రీ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన డిఇఓ డాక్టర్ సంసుద్దీన్



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో అనేక మార్పులు జరిగాయని విద్యా వ్యవస్థను ఆధునికరించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సంసుద్దీన్ అన్నారు మంగళవారం పుణ్యక్షేత్రమైన వెల్లాలలోని బాలికల గురుకుల పాఠశాలలో పీఎం శ్రీ శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు పీఎం శ్రీ క్రింద వెల్లాల బాలికల గురుకుల పాఠశాల జిల్లాలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది కేంద్ర విద్యా శాఖ మాత్యులు ధర్మేంద్ర ప్రధాన్ పి.ఎం.శ్రీని జాతికి అంకితం చేసిన సందర్భంగా జిల్లా విద్య శాఖఅధికారి డాక్టర్ సంసుద్దిన్ వెల్లాల పాఠశాలను సందర్శించడం జరిగింది కెమిస్ట్రీ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం క్రీడా మైదానంలో ట్రాకు వివిధ మౌలిక సదుపాయాలను ఈ పథకం కింద కల్పించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్య తో పాటు విద్యార్థినిలు నైపుణ్యాభివృద్ధి శిక్షణను పెంపొందించుకోవాలన్నారు సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు విద్యలో బాగా రాణించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు వెల్లాల బాలికల గురుకుల పాఠశాల పి.ఎం.శ్రీకింద ఎంపిక కావడం పట్ల ఆయన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ అడిషనల్ కోఆర్డినేటర్ సత్యానంద రాజులు ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ సాంబశివరెడ్డి ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ భాస్కర్ యాదవ్ మండల విద్యాశాఖ అధికారి-2 రామస్వామి రెడ్డి బాలికల గురుకుల పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపల్ వరలక్ష్మి పాల్గొన్నారు

## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా

జల్లెడ పడుతున్న పోలీసులు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** గంజాయి, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప నగరం, శివారులో గంజాయి సేవనం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యాధునిక డ్రోన్ కెమెరాల సాయంతో నిఘా ఉంచేలా చర్యలు చేపట్టారు. ఆయా ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. అనుమానస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడం తో పాటు గంజాయి ని సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. మంగళవారం నగరంలోని సాయిపేట, నకాష్, మోచంపేట, యానాది కాలనీ, రామకృష్ణ హై స్కూల్ సమీపంలోని ప్రాంతం పరిసరాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానాస్పదంగా సంచరించే వారిని గుర్తించే చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే క్షుణ్ణంగా విచారిస్తున్నారు. ఈగల్ సిబ్బంది, టూ టౌన్ పోలీసులు, డ్రోన్ ఆపరేటర్ పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ తో ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ భేటీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** తాడేపల్లి లోని వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం వైసీపీ బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో అన్ని బిసి విభాగాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన బీసీ సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రకాశం జిల్లా, ఒంగోలులోని బీసీ హాస్టల్ ను తాను సందర్శించిన విషయాన్ని, అక్కడి విద్యార్థులతో సమావేశమై తెలుసుకున్న సమస్యలను వివరించారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న బీసీ కమిటీల నియామకం పై కూడా ఈ భేటీలో చర్చించారు.

## భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం అని రాజ్య సభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.అనంతపురం జిల్లా,యల్లనూరు మండలం, దంతల పల్లె గ్రామం లో మంగళవారం భాగవత సప్తాహం,స్వర్గీయ పెద్ద ఎరికల్ రెడ్డి మండలారాధన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజ్య సభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగిస్థాయన్నారు.శ్రీమన్నారాయణుని అవతార లీలా గాదా వైభవమే శ్రీమద్ భాగవతం అన్నారు. ప్రహ్లాదుడు, ధృవుడు, అంబరీషుడు తదితర భక్తుల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాదించే మోక్షా శాస్త్రమే భాగవతం అని వివరించారు.ఈ కార్యక్రమంలోభాగవతులు బాల కృష్ణా రెడ్డి,చిన్న సుబ్బయ్య,బయన్న,రామ కంచి రెడ్డి,నరేంద్ర,శ్రీధర్ రెడ్డి, శ్రీ లక్ష్మీ,యశోధర దేవి,శివ నాగి రెడ్డి,జయ చంద్ర,నూర్ భాషా, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు,నాగార్జున, హన్సికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిలిస్తే పలికే స్వామి దశరథ మహారాజు

### ఘనంగా ఆలయంలో దేవస్థానం నందు అన్నదానం



**చక్రాయపేట మేజర్‌న్యూస్ :** రాయచోటి వేంపల్లి మెయిన్ రోడ్డు ఆంధ్ర అయోధ్య దశరథ మహారాజు స్వామి దేవస్థానం నందు అన్నదానం ఏర్పాటు చేశారు శ్రీరాముని కుల గురువైన వశిష్ట మహర్షితో తపస్సు చేసిన ప్రదేశం శ్రీరాముడు స్వయం ప్రతిష్టించిన తన తల్లిదండ్రులైన దశరథ మహారాజు స్వామి, భక్తుల కోరిన కోరిక తీర్చే కొంగు బంగారయ్యా స్వామి శనివారం ఉదయం నుంచి తాళంభజన మరియు వాల్మీకి రామాయణం పారాయణం జరిగినది పై కార్యక్రమం దశరథ మహారాజు స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి ఈ కార్యక్రమం అన్నదానం ఏర్పాటు చేసింది దాతలు నేర్సుపల్లి చౌడం వెంకట్ రమణ, భారతమ్మ చౌడం వెంకటేష్ డీలర్ శ్రీమతి రెడ్డమ్మ వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మార్వో విజయలక్ష్మి మండల ఆఫీస్ లందరూ వచ్చారు, టీడీపీ యువ నాయకుడు సానే రాహుల్, దేవరగుట్టపల్లి యూత్, ఆలయ ధర్మకర్త సోము రామ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ సానే సుబ్బ రామయ్య, కువైట్ సిద్దయ్య, మేడి శెట్టి రెడ్డయ్య, మరియు భక్తులందరూ పాల్గొన్నారు.

## బ్యాంకు ఏటీఎంల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశం

### బ్యాంకు మేనేజర్లతో సమావేశం - సీఐ చాంద్ బాషా



**పులివెందుల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు పులివెందుల సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సూచనల మేరకు పులివెందుల టౌన్ లో బ్యాంకు దొంగ తనాలు గాని, ఏటీఎం దొంగతనాలు గాని జరగ కుండా ముందస్తు తీసు కునే జాగ్రత్తలు గురించి పులివెందుల టౌన్ లోని అన్ని బ్యాంకీ మేనేజర్లతో మీటింగ్ ఏర్పాటు చేసి తీసుకోవలసిన జాగ్రత్తలు, సెక్యూరిటీని ఏర్పాటు చేసుకునే విషయం గురించి, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి, వాటి పనితీరు గురించి ప్రతిరోజు బ్యాంకు మేనేజర్లు పై వాటిని పర్యవేక్షిస్తూ ఉండాలని, ఏమైనా విషయములు ఉన్న యెడల వెంటనే పోలీస్ స్టేషన్ కు తెలపవలెనని పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ అయిన ఎస్ కె చాంద్ బాషా మీటింగ్ ఏర్పాటు చేసి బ్యాంకు మేనేజర్లకు తగు సూచనలు ఇచ్చి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కే.ఆర్ ఎస్ కే ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఘనంగా జరిగింది

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప: స్థానిక ఎస్.కే.ఆర్ ఎస్.కే.ఆర్ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), కడపలో ఈరోజు ఇంగ్లీష్ శాఖ ఆధ్వర్యంలో "మీట్ అండ్ గ్రీట్" కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపల్ డా. వి. సలీం భాషా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమ ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థుల భవిష్యత్‌కు మేలు చేకూర్చే ఈ తరహా ముఖాముఖి కార్యక్రమాల అవసరాన్ని హైలైట్ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత, వ్యాసకర్త శ్రీ మూల మల్లికార్జున రెడ్డి గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన్ను కళాశాల తరఫున ప్రిన్సిపల్ డా. వి. సలీం భాషా మరియు అధ్యాపక బృందం సంప్రదాయంగా దుశ్యాలతో సత్కరించారు. ముఖ్య అతిథిగా మాట్లాడిన మల్లికార్జున రెడ్డి సాహిత్యం యొక్క విలువ, రచనా ప్రేరణ, మరియు సమకాలీన సమాజంలో యువత పాత్రను స్పష్టంగా వివరించారు. విద్యార్థులతో ముఖాముఖి సంభాషణలో పాల్గొని వారి సందేహాలకు సమాధానాలు చెప్పారు. రచయితలతో ఈ తరహా పరస్పర సమ్వాదాలు విద్యార్థులలో సృజనాత్మకతను ప్రేరేపిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ శాఖ అధ్యాపకులు డా. కె.వి. రమణ, శ్రీమతి కె.



నమ్రత, డా. బి. కేశవరెడ్డి, శ్రీమతి జి.పి. ఆశాలత, శ్రీ జి. అజ్మతుల్లా గారు పాల్గొన్నారు. కార్యక్రమ కన్వీనర్‌గా శాఖాధిపతి శ్రీమతి పి. సుజాత సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తించారు. అంతేగాక, తెలుగు శాఖ తరపున డా. మాచవరపు సుధారాణి వందనసమర్పణ చేస్తూ, ముఖ్య అతిథికి కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాహిత్యాభిలాషను పెంపొందించేలా, కొత్త ఆలోచనలు అందించేలా ప్రభావం చూపింది.

## నేడు బ్రాహ్మణపల్లె శ్రీఅవధూత నారాయణ స్వామి ఆరాధనోత్సవం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణానికి సమీపంలో ఉన్న బ్రాహ్మణపల్లి గ్రామంలో 25 ఏళ్ల క్రితం జీవించి, అప్పట్లో భూత, వర్తమాన, భవిష్యత్తు కాలాల గురించి ప్రజలకు వివరిస్తూ, తన అతీంద్రీ యశక్తుల ద్వారా ఎన్నోమహిమలు ప్రదర్శించి, జూలై 30, 2000 సంవత్స రంలో శివసాన్నిధ్యం చేరుకున్న తలారి కుటుంబానికి చెందిన అవ ధూత శ్రీనారాయణస్వామి వారి 25వ ఆరాధనోత్సవం ఈఏడాది జూలై 30, బుధవారం గ్రామంలోని హైస్కూలు ఎదురుగా ఉన్న శ్రీ నారాయణస్వామి దివ్యమందిరంలో ఏర్పాటు చేయబడినది.లి ఉదయం 7 గంటలనుండి పూజ, తీర్థప్రసాదాలు, అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం ప్రారంభమగును. బ్రాహ్మణపల్లి, వి.కొత్తపల్లి, నల్లపురెడ్డిపల్లి గ్రామాల కళాకారులచే భజన కార్యక్రమాలు, రాత్రి 8 గంటలకు గాలివీడు డాక్టర్ నాగేశ్వర బృందం వారి శ్రీహరి నాట్యకళామండలి వారిచే "చెంచులక్ష్మి నాటకం" ప్రదర్శించబడును. భక్తులెల్లరు విచ్చేసి స్వామిని దర్శించుకుని, స్వామివారి కృపకు పాత్రులు కావలెనని ఆహ్వానించువారు శ్రీ అవదూత నారాయణ స్వామి వారి భక్తబృందం, బ్రాహ్మణపల్లి గ్రామం, పులివెందుల మండలం ఫోన్.7093348756

## పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా సిపిఐ జిల్లా సమితి సభ్యురాలుగా కామ్రేడ్ బొంత విజయమ్మ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా సిపిఐ జిల్లా సమితి సభ్యురాలుగా కామ్రేడ్ బొంత విజయమ్మ నియమించడం వల్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశానుసారం క్రమశిక్షణతో వారు చెప్పిన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశానని నమ్మకంతో జూలై 23వ తేదీన బద్వేలులో జరిగిన కడప జిల్లా సిపిఐ మహాసభలు లో జిల్లా సమితి సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి కామ్రేడ్ విజయ నియమించినట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ తను పై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని మహిళా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడతానని ఎక్కడ మహిళలపై అఘాయిత్యాలో జరిగిన ముందుండి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని ఆమె పేర్కొన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్యకు,జిల్లా కార్యదర్శి గాలి చంద్రకు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ కు,జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొడతాం

### ఆదానితో విద్యుత్ ఒప్పందాలు విరమించుకోవాలి

### - ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా నిరసనలు గాలి చంద్ర , సిపిఐ జిల్లా కార్యదర్శి

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** విద్యుత్ చార్జీలు పెంచినా, స్మార్ట్ మీటర్లు బిగించినా ప్రజా ఉద్యమం తప్పదని స్మార్ట్ మీటర్లను ఎక్కడికక్కడ పగలగొడతామని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ )జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు మంగళవారం సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణ నేనే తెచ్చానని సంకల గుద్దుకోవడం కాదు ఆ సంస్కరణలు ప్రజల పైన పెను బారాలుగా మారుతున్నాయన్నారు. గతంలో విద్యుత్ సంస్కరణలు విద్యుత్ చార్జీలు పెంచడంతో ప్రజా తిరుగుబాటుతో ప్రభుత్వం కూలిపోయిందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సేకి, ఆదానితో చేసుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు , విద్యుత్ ఒప్పందాలు అన్ని రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అలాగే కొనసాగించడం ఏమిటని వారు ప్రశ్నించారు . స్మార్ట్ మీటర్ బిగించడం ఎంతోమంది విద్యుత్ వెలుగుల నుండి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు రైతులు అధిక ధరలు చెల్లించలేక వ్యవసాయం మానుకునే స్థితి వస్తుందన్నారు . విద్యుత్ వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కుగా ఉన్న సమయంలో స్మార్ట్ మీటర్లు బిగించడం అంటే ప్రజల ప్రాథమిక హక్కులు కాలరాయటమే అన్నారు. స్మార్ట్ మీటర్ అంటే మొబైల్ లాంటిదే అని ముందు రీచార్జ్ చేసుకుంటే విద్యుత్ సరఫరా ఉంటుంది లేకపోతే సరఫరా నిలిపివేస్తారని దీంతో మొత్తం చీకటిమయమయ్యే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ ,సరఫరా సంస్థలను




ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీంతో విద్యుత్తు చార్జీలపై ఎటువంటి నియంత్రణ ఉండదని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కొనుగోలు చేస్తారన్నారు . విద్యుత్ సరఫరా చేయడం కోసం ఊర్లను, ప్రాంతాలను జిల్లాలను ఒక్కొక్కరు కొనుగోలు చేస్తారని ఒక్కొక్కరు ఒక్కొక్క ధర నిర్ణయిస్తారని ఇటువంటి పరిస్థితి ప్రజలకు, రైతులకు తీవ్రమైన ఆర్థిక పెనుబారంగా మారుతుందని అంతేకాకుండా విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తారని వారు ఆవేదం వ్యక్తం .చేశారు విద్యుత్ ప్రైవేట్ ఈకరణకు వ్యతిరేకంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులై పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు . స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని విద్యుత్ సంస్థలలో ఆదాని ఒప్పందాలు రద్దు చేయాలని ఆగస్టు 5న జిల్లా వ్యాప్తంగా నిరసనలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలలో ప్రజలు రైతులు భాగస్వామ్యం కావాలని వారు కోరారు

# ఆర్ఎంపీ డాక్టర్ల నూతన కమిటీ ఎన్నిక

## సుబ్బరాయుడు మృతికి ఆర్ఎంపి డాక్టర్ల బృందం ఘన నివాళి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో ఆర్ఎంపీ డాక్టర్ల సమావేశం కాసుల గురు ప్రసాద్ హాస్పిటల్ లో బాలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎంపీ డాక్టర్ల జిల్లా అధ్యక్షులు పాపన్న రాయల్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నారాయణ, పొద్దుటూరు అధ్యక్షులు బాలాజీలు, ముఖ్య అతిథులుగా హాజరైనారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆర్ఎంపీ డాక్టర్ ల పైన రకరకాల కారణాలతో ఇబ్బందులు పెడుతున్నారని వారన్నారు. అలాగే ప్రతి హాస్పటల్ లో ఆర్ఎంపీ డాక్టర్లు సర్టిఫికెట్లు రెన్యువల్ చేసుకోవడం జరిగిందన్నారు. మరికొన్ని హాస్పిటల్లో జరగక చిన్నపాటి రక్త పరీక్ష పరికరాలు పెట్టుకుంటే వాటిపైన మరో రకంగా సమస్యలు సృష్టించడం జరుగుతుందని ఆ విధంగా ఆర్ఎంపీ డాక్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకు నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఎక్కువగా రావడం, వారు అరా కొర డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలాంటి సమస్యలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉన్నదని, అద్దె ఇంట్లో కరెంటు బిల్లులు, పిల్లల చదువులకు చదివించుకోలేక ఉట్టికి స్వర్గానికి లేని విధంగా ఆరోగ్య వైద్యులు ఉన్నారని వారన్నారు. ఒక వారం క్రితం పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ సెట్టెం సుబ్బరాయుడు కుటుంబ సమస్యలు అధికమై హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది ఈ విధంగా జిల్లాలో కూడా అనేక ప్రాంతాలలో ఈ విధంగా జరుగుతున్నప్పటికీ ప్రభుత్వము నుండి



ఎలాంటి ఆర్థిక సహాయం అందడం లేదన్నారు. ఆయా ప్రాంతాల్లోని కొంతమంది వ్యక్తులు కక్షపూరిత ధోరణితో ఆర్ఎంపీ డాక్టర్లను వేధించవద్దని, జిల్లా ప్రజానీకానికి తెలియజేయడం జరిగింది. ఆర్ఎంపి వైద్యుడు ఒక ప్రాంతంలో ఉంటే ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు జలుబు, దగ్గు, జ్వరము ఒళ్ళు నొప్పులు లాంటి సమస్యల కోసం ప్రజలు ఏ సమయంలో పిలిచిన వచ్చి వారి సమస్యలను పరిష్కారం చేయడంలో ముందు వరుసలో ఉన్నారని ఆర్ఎంపీ వైద్యులు తెలిపారు. అనంతరం మండల నూతన అధ్యక్షులుగా చెన్నకేశవులు, ఉపాధ్యక్షులుగా బాలయ్యను, కోశాధికారి గురు ప్రసాద్ మరియు 14 మందితో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కంబయ్య, శివారెడ్డి, సుధాకర్, దుర్గ భవాని, రమేష్, షేక్ నజీర్ భాష, నాయబ్, చెన్నయ్య, సోనీ, హుస్సేన్ బేగ్, గురు ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిగా అంతం లేదా. లంచాలు ఆపేవారు లేరా

## లంచం ఇస్తే సర్టిఫికెట్లు ఇస్తాం



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప నగరం మరియాపురం దగ్గర ఉన్న గీతాంజలి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంకా ఉన్నత చదువులు చదివేందుకు సర్టిఫికెట్స్ అడిగితే 10000 లంచం ఇస్తేనే మీ సర్టిఫికెట్స్ ఇస్తాను లేదంటే లేదు.. అంటున్న కాలేజ్ చైర్మన్.పేదవారు సార్ కనికరించండి... అంత (లంచం) డబ్బు ఇవ్వలేము అంటున్న కూడా పేద విద్యార్థులను విద్యార్థుల తల్లిదం డ్రులను అవమాన పరుస్తూ బయటకు వెళ్ళండి అంటూ దుర్భాష లాడుతూన్న కాలేజీ చైర్మన్ కే.నబి రసూల్... చట్టాలు ఇంత పకడ్బందీగా ఉన్నా కూడా లంచాలు ఇంత బహిర్గతంగా అడుగుతు న్నారంటే.చట్టాలంటే అంత చుల కనగా చూస్తున్నారు అర్థం అవు తుంది.కాలేజీ ముందు పేద విద్యా ర్థులు ఉదయం నుంచి అన్నం నీళ్లు లేక నిరసన చేస్తున్నారు... వెంటనే ఉన్నత అధికారులు స్పందించి ఎలాంటి లంచం లేకుండా విద్యా ర్థులకు ఇవ్వ వలసిన సర్టిఫికెట్లు ఇచ్చి న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అంబకపల్లి గ్రామంలో రైతుల పొలాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం

## లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్




**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామంలో పొలంపిలుస్తుంది కార్యక్రమంలో లింగాల మండల వ్యవసాయ రమేష్ మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన మిర్చి పంటను క్షేత్రస్థాయిలో ఆయా గ్రామా రైతులతో కలిసి ఆయన పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే మిర్చి పంటలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు ఆయన తెలిపారు. అలాగే సబ్సిడీలో సూక్ష్మ పోషకాలైన జింక్ జిప్సం బోరాన్ వ్యవసాయ శాఖలో అందిస్తున్నమని రైతులకు ఆయన తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రసన్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,మరియు గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## – ఏఐఎఫ్డిఎస్ అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కేంద్రంలో అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సిపి నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పవన్ విద్యా సంస్థ అధినేత జోగిరామిరెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి విద్యా,విజ్ఞానిక శిక్షణ తరగతుల కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు కడప జిల్లా కేంద్రంలో యుటిఎఫ్ భవన్ నందు ఆగస్టు 25, 26 తేదీలలో జరగబోతున్నటువంటి శిక్షణ తరగతులు జిల్లా మహాసభను పెద్ద ఎత్తున విద్యార్థులు మేధావులు యువత పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.అనంతరం జిల్లా కార్యదర్శి సిపి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ఏఐఎఫ్డిఎస్ విద్యార్థి సంఘం ఐక్య విద్యార్థి సమాఖ్య (యుఎస్ఎఫ్)పేరుతో 1984 జూన్ లో ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ కేంద్రంగా ఏర్పడింది అని వారన్నారు. అనతి కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సమరశీల విద్యార్థి ఉద్యమ సంస్థగా విద్యా రంగం సమస్యలపై పోరాడి అనేక హక్కులను సాధించింది. అదేవిధంగా విద్య, ఉద్యోగ రంగాల్లో మురళీధరరావు కమీషన్,మండల్ కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని, నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి డెంటల్ కాలేజీలో ఏర్పాటు సందర్భంగా జరిగిన విద్యార్థి ఉద్యమం లో ముందు పీటన యుఎస్ఎఫ్ ఉండి పని చేసింది అని వారన్నారు. విజయవాడ వైద్య విద్యార్థి కళాశాల లో విద్యారంగం సమస్యలపై రాజి లేని పోరాటాలు నిర్మించిన సంఘం నాయకత్వం పై ప్రభుత్వ ప్రైవేటు గుండా గ్యాంగు లు జరిపిన దాడులలో, కేసులను నాటి యు యస్ యఫ్ విద్యార్థి నాయకత్వం మొక్కవోని ధైర్యం తో ఎదుర్కొన్న తీరు విద్యార్థి లోకానికి ఆదర్శంగా నిలిచింది. పోరాటాల లో ముందు బాగాన నిలిచిన యుఎస్ఎఫ్ దేశవ్యాప్తంగా వచ్చిన నూతన




సంబంధాలతో 1999 డిసెంబర్ లో అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్డిఎస్) గా ఏర్పడింది. నాటి నుంచి ఎ ఐ యఫ్ డి యస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్, నూతన విద్యా విధానం నకు వ్యతిరేకంగా, శాస్త్రీయ విద్యా విధానం కోసం, కామన్ విద్యావిధానం కోసం, ఉచిత విద్యావిధానం కోసం, అసమానతలు లేని సమాజం కోసం పోరాడుతున్నది. అదేవిధంగా ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమ నిర్మాణం కోసం ఈ శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి లోకం అంతా ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘంగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా, సత్యసాయి జిల్లా కార్యదర్శి సాయినాథ్ రెడ్డి , మరియు కడప జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## 4,5,6 తేదీల్లో పిడిఎస్‌యు రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆగస్టు నెలలో 4,5, 6,తేదీలలో నంద్యాల జిల్లా కేంద్రంలో పిడిఎస్ యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయని వాటిని తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ కడప నగరంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులుతో కలిసి గోడ పత్రికలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ. నంద్యాల జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు పిడియస్ యు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జరుగుతున్నాయిని, రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థిని విద్యార్థులు, యువత హాజరవుతున్నట్లు,ఈ క్లాసులకు యూనివర్సిటీ ప్రొఫెసర్లు మాజీ పిడిఎస్ యు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలపై, విద్యారంగ సమస్యలపై ఈ క్లాసులలో, భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తామని తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రంలో మూడు రోజులు పాటు జరిగే క్లాసు లను, జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నగర నాయకులు వసుంధర, భార్గవి, హర్షణీ, రాణి,కార్తీక్, సాయి, మహేష్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్, కిరణ్, అబ్దుల్లా,కరీం బాషా, రఫీ, నాగేంద్ర, సుబ్బ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడులతో ప్రజలు బలవుతున్న నివారించలేకపోతున్న మున్సిపల్ అధికార, పాలకవర్గాలు

### వీధి కుక్కల నియంత్రణకై డివైఎఫ్ఐ ఆందోళన



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తూ చిన్నారులు, పాదచారులపై దాడులు చేస్తున్న వీధి కుక్కలను నియంత్రించాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్, నెల్లూరు గేటు వద్ద గల భగత్ సింగ్ విగ్రహం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా వీధి కుక్కలు సంచరిస్తూ వివిధ పనుల కొరకు వీధులలో తిరుగుతున్న ప్రజలపై పిల్లలపై వీధి కుక్కలు పెద్ద ఎత్తున దాడి చేసి గాయపరుస్తున్నప్పటికీ వీధి కుక్కలను నియంత్రించడంలోగాని, కుక్కలను పట్టణ వెలుపలకి తరలించడానికి అవసరమైన చర్యలు చేపట్టడంలో మున్సిపల్ పాలకవర్గం, అధికారులు వైఫల్యం చెందారని, మున్సిపల్ అధికారులకు పట్టణ ప్రజలపై అధిక పన్నులు విధించడంలో మరియు ముక్కు పిండి పన్నులు వసూలు చేసి మున్సిపల్ ఖజానాకు జమ చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రతినిత్యం కుక్క కాటుకు బలై ఎన్నో ఇబ్బందులు గురవుతున్న పట్టణ ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ లేదని, కుక్క కాటుకు గురైన సందర్భంలో హడావిడి కంటి తుడుపు చర్యలు తప్ప శాశ్వత ప్రాతిపదికన వీధి కుక్కలను నియంత్రించుటకు అవసరమైన చర్యలను చేపట్టడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా పట్టణ ప్రజలు కుక్కకాటు వలన వచ్చే రేబిస్ వ్యాధి బారిన పడకుండా మున్సిపల్ పాలకవర్గం మున్సిపల్ అధికారులు వీధి కుక్కల శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ షేక్ మహమ్మద్ హుస్సన్,డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష –కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్,రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పత్తూరు యువరాజ్, రాజు, షరీఫ్, షేక్ కరీముల్లా, నాయబ్ రసూల్, షేక్ షాదక్, షేక్ నాయబ్, పఠాన్ హుస్సేన్ భాష, షేక్ బాబావల్లి, షేక్ హుస్సేన్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

## జి సి డి ఓ ఆరోగ్య మేరీ

**బద్వేల్ ( బికోడూర్) మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ తో కూడిన విద్యను అందించాలి అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణ ను పాటిస్తే చదువు బాగా వస్తుంది సమాజానికి ఉత్తమ పౌరులు తయారవుతారుఅని అదేవిధంగా పరిశుభ్రత పాటించడం వల్ల ఆరోగ్యం బాగుంటుందనిఆరోగ్యం బాగుంటే చదువు బాగా వస్తుంది అని జి సి డి ఓ దార్ల రూపారికి మేరీ అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని బికోడు మండలంలోని కసానగరంలో ఉన్న కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.సందర్శించడం జరిగింది .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలోని, క్లాస్ రూమ్స్ వాష్రూమ్స్ ,కిచెన్, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో తరగతి గదులు వాటి నిర్వహణపై పరిశీలించడం జరిగింది తదనంతరం విద్యార్థులందరినీ కూర్చోబెట్టి వారు క్రమశిక్షణగా ఉండవవలసినటువంటి ఆవశ్యకతను గురించి పరిశుభ్రతను పాటించవలసిన అవసరత గురించి విద్యార్థులకు వివరించారు. స్టడీ అవర్స్ ని సక్రమంగా వినియోగించుకొని క్రమశిక్షణగా చదువుకోవాలని తెలియజేశారు. విద్యార్థులకు పోటీతత్వం ఉండాలని అలానే ఈర్ష, పగ ,ద్వేషాలు పెంచుకోకూడదని తెలియజేశారు. కె జి బి సి ఇంచార్జ్ మమ్ముల మరియు స్టడీ ఏ యన్ యం విజయలక్ష్మి పాల్గొన్నారు. అదేవిధంగా మేక వారి పల్లి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి కాలనీలను సందర్శించి కాలనీలో ఉన్నటువంటి విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగింది. బద్వేలు లో 9వ తరగతి



చదివి స్కూలుకు సక్రమంగా పోక పరీక్షలు రాయక డిస్కొంటే అయి ఇంటి దగ్గర ఉన్న కల్పనాతో మాట్లాడి కౌన్సిలింగ్ చేయడం జరిగింది జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల నందు చేర్చుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి రామకృష్ణ గారితో మాట్లాడటం జరిగింది. బాలికలు స్కూలుకు సక్రమంగా పోవాలని డ్రెస్ కోడ్ సక్రమంగా పాటించాలని తెలియజేశారు. బాలురు హెయిర్ స్టైల్ సరిగా లేదని పాఠశాల విద్యార్థులు సరైనటువంటి డ్రెస్ కోడ్ తో పాఠశాలకు హాజరు కావాలని తెలియజేశారు.కొందరు విద్యార్థులు స్టైల్ కటింగ్ తొ, క్రమంలేని స్టైల్ లో ఉండడం గమనించి పద్దతి మార్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మరియు ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఎడిదేవదత్తం, ఉపాధ్యాయులు మరియు యుటిఎఫ్ మండల నాయకులు కొండయ్య, బ్రహ్మ య్య, రామాంజనేయ రాజు, పి ఎస్ హెచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

## సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మంగళవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు వారి సిబ్బంది వాహనాలను తనిఖీ చేపట్టారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దన్నారు మద్యం సేవించి వాహనం నడిపినట్లు రుజువైతే పదివేల లోపు జరిమానా, 7 రోజుల జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాల్లో త్రిబుల్ రైడింగ్ చేయరాదని, అతివేగంగా నడప రాదన్నారు. పత్రాలు సరిగా లేని వాహనాలకు జరిమానా విధించారు. పట్టణంలో రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు జరుగుతున్న దృష్ట్యా ప్రజలు గమనించి రోడ్డు నియమాలు పాటించి సహకరించాలన్నారు.

# విద్యతో పాటు నేషనల్, ఇంటర్నేషనల్ డేస్ పట్ల అవగాహన అవసరం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి విద్యార్థికి విద్యతో పాటు నేషనల్, ఇంటర్నేషనల్ డేస్ పట్ల అవగాహన అవసరమని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హిమాంజలి తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో టైగర్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హిమాంజలి మరియు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లక్ష్మి కుమారి మరియు ముఖ్య అతిథులుగా సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి శ్రీనివాసుల రెడ్డి మరియు ఎన్టీఆర్ విశ్వవిద్యాలయ ఈసీ మెంబర్ డాక్టర్ వరుణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవ్ టైగర్స్ అనే నినాదంతో ప్రజలలోకి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ మాట్లాడుతూ కళాశాలలో విద్యను అభ్యసించడానికి వచ్చినటువంటి విద్యార్థులకు విద్యతో పాటు పలు రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం దాని ద్వారా విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరచడం తమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు, తర్వాత ముఖ్య అతిథి ఒంటెరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కళాశాల 20 సంవత్సరాల అనుభవంతో అటానమస్ పొందింది విద్యార్థినీ విద్యార్థులను విద్య ఉద్యోగ అవగాహన కార్యక్రమాల్లో ముందు ఉంచడంలో వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎప్పుడు ముందుగానే ఉంటుందని ఆయన తెలియజేశారు. తర్వాత ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రేంజ్ ఆఫీసర్ హిమజాంజలి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఏదైనా ప్రాముఖ్యతకు సంబంధించి ఒక డే సెలబ్రేషన్స్ అనేది చేస్తున్నారంటే వాటిని మనం గుర్తుకు తెచ్చుకొని తగిన విధంగా ముందుకు పోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని టైగర్స్ డే సెలబ్రేషన్స్ కు సంబంధించి దాని యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. విద్యార్థిని విద్యార్థులకు అవగాహనతో పాటు ఆచరణ కూడా ఎంతో ముఖ్యమని కళాశాల కోఆర్డినేటర్ పర్లపాడు గౌరీ శంకర్ తెలియజేశారు. ఇందులో టైగర్స్ కు సంబంధించి వాటి యొక్క జీవన శైలి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు కొన్ని నృత్య ప్రదర్శన ద్వారా విద్యార్థిని విద్యార్థులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కోసం క్విజ్ కాంపిటీషన్లు కూడా నిర్వహించారు. దాంట్లో విజేతలుగా నిలిచిన వారికి కళాశాల తరఫున సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శారద భవాని, డైరెక్టర్ పృథ్వీ నారాయణ మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ రాధా, రాజీవ్ మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 42వ ఐఎస్ఏపీఎమ్ స్థాపన దినోత్సవం సందర్భంగా విద్యార్థి ఉపాధ్యాయుల వర్క్‌షాప్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గోపవరం లో వున్న శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ సైన్స్ కళాశాలలో 42వ ఇండియన్ సొసైటీ ఆఫ్ అనిమల్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ స్థాపన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని లైవ్‌స్టాక్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్‌లో పురోగతులపై విద్యార్థి ఉపాధ్యాయుల వర్క్‌షాప్ ను నిర్వహించారు.సఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్ గెస్ట్ ఆఫ్ హానర్గా హాజరై, పశువుల ఉత్పత్తి రంగంలో ఉన్న అవకాశాలు, విద్యార్థులు తీసుకోవలసిన ఆచరణాత్మక దిశలపై ముఖ్యమైన సూచనలు చేశారు. వర్క్‌షాప్‌లో అధ్యాపకులు డాక్టర్ డి. ఇందిరా, డాక్టర్ జీవన, పి.జి విద్యార్థులు డాక్టర్ జాన్ సుధాకర్, డాక్టర్ వంశీ తమ విభాగాల అనుభవాలను పంచుకుంటూ, విద్యార్థులకు లైవ్‌స్టాక్ రంగంలోని తాజా సాంకేతికత, శాస్త్రీయ అభివృద్ధులపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అనేకమంది అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ శిక్షణను పరిపుష్టం చేసుకున్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా పశు వుల ఉత్పత్తి మరియు నిర్వహణ రంగంలో విద్యార్థులకు శాస్త్రీయ దృష్టికోణం, పరిశోధనతో కూడిన దృక్పథం కలిగించడమే కాకుండా, ఉపాధ్యా యుల మార్గదర్శకత్వంలో వృత్తి పరమైన అభివృద్ధికి ప్రోత్సాహం కలిగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం.

# సరోగసి యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్న కేంద్రాల తనిఖీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** కమిషనర్ ఆదేశాల మేరకు మంగళ వారం జమ్మల మడుగు డివిజన్ పరిధిలోని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గీత, ఏ ఆర్ టి/ సరోగసి యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసు కున్న కేంద్రాలను ఆకస్మి కంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు జమ్మలమడుగు డివిజన్ లోని ప్రొద్దుటూరు నందు లెవెల్ 2 రెండు మరియు ఒకటి ఏ ఆర్ టి బ్యాంకులను తనిఖీలు నిర్వహించి అక్కడ పనిచేసే సిబ్బందిని మరియు రికార్డులను తనిఖీ చేసి వారికి తగుచూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సెంటర్స్ నందు ఎటువంటి తప్పిదాలు జరిగిన చట్ట ప్రకారము శిక్షార్హులని తెలిపారు. అదేవిధంగా స్త్రీ వ్యాధి నిపుణులు ఉన్న హాస్పిటల్ అన్నీ ఏఆర్ టి లెవెల్ 1 రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టమైన సబ్జెక్టు తీసుకోవచ్చు



**కడప ఎడ్యుకేషన్ (మేజర్‌న్యూస్) :** శ్రీ టి ఎన్ వి వెంకటేశ్వర్లు (డి ఐ ఈ ఓ ఆర్ ఐ ఓ కడప) మంగళవారం సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజ్, మరియాపురం లో ఇంట ర్మీడియట్ విద్య లో రిఫార్మ్స్ గురించి , జిల్లాలోని అన్ని యాజ మాన్య కళాశాలల ప్రిన్సిపాల్లతో సమావేశం జరిగింది. ఇందులో ఇంటర్మీడియట్ విద్యలో 2025 -26 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీ డియట్ విద్యా మండలి తీసుకొస్తున్న రీఫార్మ్స్ ను డి ఐ ఈ,ఆర్ ఐ ఓ వెంకటేశ్వర్లు ప్రధానో పాధ్యాయులందరికీ వివరించారు. ఎంపీసీ విద్యార్థులు బయాలజీని, బైపీసీ విద్యార్థులు మ్యాథమెటిక్స్ ను అడిషనల్ సబ్జెక్టుగా ఎన్నుకొని ఎమ్ బైపిసి సర్టిఫికెట్ను పొందవ చ్చు. ఈ సంవత్సరం నుండి సెకండ్ లాంగ్వేజ్ ఉండదని చెప్పారు ఈ స్థానంలో 24 సబ్జెక్టులలో దేనినైనా ఎలెక్టివ్ సబ్జెక్టుగా విద్యార్థులు ఎన్నుకోవచ్చున్నారు.అయితే ఈ ఎలక్టివ్ సబ్జెక్ట్ మిగతా సబ్జెక్టులతో పాటు కంపల్సరిగా ఉత్తీర్ణత కావలసి ఉంటుం దన్నారు.ఈ సంవత్సరం ఫస్ట్ ఇయర్ జాయిన్ అయ్యే విద్యార్థులకు మ్యాథ మెటిక్స్ 1 ఏ 1 బి కి బదులుగా ఒకటే మ్యాథమెటిక్స్ పేపర్ 100 మార్కుల కు ఉంటుందని అన్నారు.అలాగే బాటని, జువాలజీ సబ్జెక్టులకు బదులుగా కేవలం బయాలజీ మాత్రమే చదవాల్సి ఉంటుందన్నారు. క్వశ్చన్ పేపర్ కూడా మార్పులు చేస్తున్నట్టు వివరించారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూడా అందరికీ వివరించడం జరిగిందని డి ఏ ఈ ఓ శ్రీ వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# ఎస్.ఐ.గా పదోన్నతి పొందిన మురళి యాదవ్‌కు ఘనంగా సన్మానించిన పోలీస్ సిబ్బంది



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కలస పాడు పోలీసు స్టేషన్లో ఏ.ఎస్.ఐ. గా ఉద్యోగం చేస్తూ ఎస్సై గా పదోన్నతి పొందిన ఎన్ మురళి యాదవ్ కు కలస పాడు ఎస్సై తిమోతి ఆధ్వ ర్యంలో మంగళ వారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ నాగన్న మాట్లాడుతూ ఏఎస్ ఐ మురళి యాదవ్ కలసపాడులో మంచిగా విధులు నిర్వహించారని ఉద్యోగంలో ప్రజలమన్ననలను పొందిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక హెడ్ కానిస్టేబుల్ గోవిందు నాగార్జున కానిస్టేబుళ్లు భాస్కర్, నారాయణరెడ్డి, సెట్టెం శీను, రాజ్ కుమార్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు యస్ ఐ గా ప్రమోషన్ పొందిన మురళీ యాదవ్ కు ఘనంగా సన్మానిచ్చారు. పోలీస్ సిబ్బంది పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ముక్తి రామలింగేశ్వర స్వామివారి హుండీ ఆదాయం 127,657 రూపాయలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక రామేశ్వరం లోని శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన హుండీలు ప్రొద్దుటూరు డివిజన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో లెక్కించగా 127,657 రూపాయల ఆదాయం వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ రాజారెడ్డి తెలిపారు. అదేవిధంగా సోములవారి పల్లె పంచాయతీ లోని 39 ఎకరాల 84 సెంట్లు గల ఆలయ భూములకు సోమవారం దేవస్థానం నందు బహిరంగ వేలంపాట నిర్వహించగా బహిరంగ వేళం నందు 3,73,500 రూపాయలు వచ్చిందని, గతంలో కన్నా 243,000 అదనపు ఆదాయం వచ్చిందని వివరించారు.

## పోస్టు కార్డుల ద్వారా సిఎంకు వినతులు

**- పెండింగ్ క్లయిమ్స్ పరిష్కారించండి - సంక్షేమ బోర్డు పునరుద్ధరించి, అండగా నిలవండి - భవన నిర్మాణ కార్మిక సంఘం**




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన వివిధ సమస్యలు పరిష్కారించాలని ఏపి సిఎం చంద్రబాబుకు పోస్టు కార్డుల ద్వారా వినతులు పంపించారు. మంగళవారం స్థానిక పోస్ట్‌ఆఫీస్ నందు పోస్ట్ బాక్స్ లో కార్డులు వేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని, వివిధ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారన్నారు. ఇటీవల సంక్షేమ బోర్డుకు చైర్మన్ ని నియమించారన్నారు. అయితే క్లయిమ్స్ పరిష్కారం కోసం ప్రక్రియ ప్రారంభం కాలేదన్నారు. వెంటనే సంక్షేమ బోర్డుకు పాలక మండలిని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో పని చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తమకు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## చెక్కులను అందజేసిన ఫారెస్ట్ అధికారులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోరుమామిళ్ళ ఫారెస్ట్ రేంజ్ లో పనిచేస్తూ గుండెపోటు తో గత నెల జూన్ 8 వ తేదీన మరణించిన రామాంజినేయులు కుటుంబానికి ఏపీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సంజీవని ఇన్సూరెన్స్ ద్వారా పిసిసిఎఫ్ నాయక్ ఐఎఫ్ఎస్, అడిషనల్ పి సి సి ఎఫ్ శ్రీమతి శాంతి ప్రియ ఐఎఫ్ఎస్ మరియు డిప్యూటీ సి ఎఫ్ రామచంద్ర రావు చేతుల మీదుగా రాష్ట్ర ఫారెస్ట్ ఆఫీస్ మంగళగిరిలో 5 లక్షలు రూపాయలు మరియు ఇప్పటివరకు కట్టిన ప్రీమియం 9000 వేల రూపాయలు చెక్ అందజేశారు. సంజీవని ఇన్సూరెన్స్ చనిపోయిన ఫారెస్ట్ అధికారి కుటుంబనికి ఆసరా ఉంటుందని అధికారులు తెలిపారు. డిప్యూటీ సి ఎఫ్ రామచంద్రరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ శాలరీ అకౌంట్ కి మారాలని రామాంజనేయులు కుటుంబానికి కూడా బ్యాంక్ నుండి బెనిఫిట్స్ రావడానికి మా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. వెంటనే రాష్ట్ర ఎస్బిఐ బ్యాంక్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య ను రాష్ట్ర స్థాయిలో తీసుకెళ్లినందుకు అక్కడే ఉన్న ప్రొద్దుటూరు యూనిట్ వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక నెలలోనే రామాంజినేయులు కుటుంబానికి సంజీవని ఇన్సూరెన్స్ రావటానికి కృషి చేసిన కడప జిల్లా డీఎఫ్ఓ వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ ,వారి సిబ్బంది కి మరియు పోరుమామిళ్ళ రేంజ్ అధికారి శ్రీ రఘునాథ రెడ్డి , గుంటూరు లో సహకరించిన ప్రెసిడెంట్ శ్రీ సంతోష్ , డిప్యూటీ ఆర్ వో గిరి ప్రొద్దుటూరు యూనిట్ తరుపున వైస్ ప్రెసిడెంట్ కరుణాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# మాదక ద్రవ్యాలు అమ్మడమే కాదు సేవించడం కూడా నేరమే

**ఏ ఎస్ ఐ శేషయ్య**
**యువత డ్రగ్స్ గురించి చర్చించుకోవాలి**
**మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య**
**మానసిక ఒత్తిడి జయించేందుకు మత్తు కాదు యోగ మార్గం కావాలి**
**స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు**




**లింగాల మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాల గురించి నేటి యువత చర్చించుకోవాలని లింగాల ఏ ఎస్ ఐ శేషయ్య పేర్కొన్నారు. లింగాల మండలం పెద్ద కుడాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్ఐ శేషయ్య మాట్లాడుతూ గంజాయి, కోకైన్, పొగాకు లాంటి మాదక ద్రవ్యాలతో పాటు మత్తు పానీయలు అమ్మడం తో పాటు సేవించడం కూడా నేరమే కాబట్టి వాటి జోలికి పోకుండా ఉండటం తోనే అసాంఘిక కార్యక్రమాలు నివారించే దిశగా అడుగులు వేయడం విద్యార్థి దశ నుండే సాధ్యం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు నిత్యం డ్రగ్స్ అంటే మాదక ద్రవ్యాలు, మత్తు పానీయలు గురించి నిత్యం చర్చించుకోవడం ద్వారా కూడా మాదక ద్రవ్యాలు అరికట్టేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ చదువు లో గాని, వేరే ఏ విషయాలలో అయినా మానసిక ఒత్తిడి తో ఉన్న సమయంలో మత్తు బారిన పడకుండా యోగ చేయడం ఎంతో ప్రయోజనం ఉంటుంది అని తద్వారా ప్రతి ఒక్కరు యోగ చేయడం వలన ఆరోగ్యం గా ఉంటారని అన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్ లు విడుదల చేశారు.అలాగే లింగాల ప్రాథమిక వైద్యాశాల మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో రక్త గ్రూప్ నిర్ధారణ మరియు రక్తహీనత పరీక్షలు నిర్వహించి ఫలితాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి,ప్రాథమిక వైద్యాశాల సూపర్ వైజర్ ఆశియా బేగం, మురారి చింతల మిడ్ హెల్త్ హెల్త్ ప్రొవైడర్ పుష్పావతి, ఏఎన్ఎం అనురాధ, పాఠశాల ఉపాధ్యాయ బృందం నాగార్జున రెడ్డి,సెల్వరాజ్, సుధారాణి, యుగంధర్, అంకాల్ రెడ్డి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు సంబంధించి అధికారులతో సమీక్ష సమావేశం

**రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్**




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం లోనిపోలింగ్ కేంద్రాల క్రమబద్ధీ కరణకు సంబంధించి మండల రెవెన్యూ అధికారులతో అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించినట్లురెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో మంగళవారం రెవిన్యూ డివిజనల్ వారి కార్యాలయం నందు రెవిన్యూ డివిజన్ అధికారి,బద్వేల్ ఏ.చంద్రమోహన్ గారి అధ్యక్షతన బద్వేల్ నియోజకవర్గం లో రాబోయే సంస్థాగ త ఎన్నికలు రానున్న తరుణంలో నియోజకవర్గం లోనిపోలింగ్ కేంద్రాల యొక్క క్రమబద్ధీకరణకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలు, బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల తాసిల్దార్లు మరియు ఎలక్షన్ విభాగం డిప్యూటీ తాసిల్దార్ మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాలకు సంబంధించిన రెవెన్యూ అధికారులు ఎలక్షన్ అధికారులు తదితర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

## పోట్లదుర్తి పెన్నానది ఒడ్డున దేవాలయంలో చోరీ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని పోట్లదుర్తిలో ఉన్న పెన్నానది ఒడ్డున ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో చోరీ జరిగింది. ఈ చోరీలో సుమారు రూ. 7000 రూపాయలు నగదు అపహరణ జరిగింది. ఆలయ అర్చ కులు వనం కృష్ణమూర్తి ఇచ్చిన సమా చారం మేరకు సంఘటన స్థలాన్ని ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు పరిశీలిoచారు. అనం తరం కడప నుంచి వచ్చిన క్లూస్ టీం సంఘటనా స్థలంలో వేలిముద్ర సేకరిం చారు. మంగళ వారం ఉదయాన్నే స్వామి వారికి పూజలు అభిషేకం చేయడానికి అర్చ కులు వనం కృష్ణమూర్తి ఆలయం వద్దకు రాగానే ఆలయం ప్రధాన ద్వారం పగల కొట్టబడి ఉండటం గమనించాడు. వెంటనే లోనికి వెళ్లి పరిశీలించగా అక్కడ స్వామివారి ఆభరణాలన్నీ ఎలా అలానే ఉన్నాయి కానీ హుండీ లో రూ.7000 రూపాయలు నగదు కనిపిం చలేదు. వెంటనే సమాచారాన్ని ఎర్రగుంట్ల పోలీసులు తెలియజే యడంతో సంఘటన అవసరాన్ని సీఐ నరేష్ బాబు పరిశీలించారు. అర్చకులు ఇచ్చిన కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నాట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉప్పరపల్లి,నరసారెడ్డి పల్లి గ్రామాల్లో "పొలం పిలుస్తుంది "

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని ఉప్పరపల్లి,నరసారెడ్డి పల్లి గ్రామాల్లో రైతుల పొలాలకు క్షేత్ర సందర్శనతో పాటు రైతుల పొలాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులతో కలిసి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడుతూ వరి పండిస్తున రైతులు యూరియా,డిఏపి అధికంగా వాడుతున్నారని వాటి వలన భూమిలో కర్బన శాతం తగ్గిపోవడమే కాక భూమిలో సూక్ష్మజీవులు అభివృద్ధి తగ్గిపోతున్నాయని కావున రసాయనాలు తగ్గించుకొని పీఎండిఎస్,ఘన జీవామృతం, ద్రవ జీవామృతం వినియోగించాలని వివరించారు. అలాగే నీటి వినియోగం గురించి ఏడబ్ల్యూడి ఆరుతడి పంటలు చేసుకోవాలని వాటి ద్వారా ప్రయోజనాలు నీరు,కరెంటు ఆదాతోపాటు పిలకలు అధికంగా రావడమే కాక ఖర్చు తక్కువ అవుతుందని వివరించారు.మండల వ్యవసాయ అధికారి కే.శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు పంట నమోదును చేపించుకోవాల్సిందిగా తెలిపారు.అలాగే ఆగస్టు 15 తేదీలోపు వరికి ప్రీమియం చెల్లించుకోవాల్సిందిగా తెలిపారు.అలాగే మినుములు మినీ మినికిట్ అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా



కేంద్రాలను సంప్రదించవలసిందిగా తెలపారు.అనంతరం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి కే.సుచిత్ర రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.రైతులకు వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులకు మార్పులు చేసుకోవాలని,భూసార పరీక్షలను చేసుకొని వాటి అనుకూలంగా ఎరువులను వాడుకోవాలని సూచించారు. నానో యూరియా వినియోగాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకురాలు కమలి,వైపి భారత్ కుమార్, ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి,ఐసీఅర్పీలు,రైతులు హాజరయ్యారు.

# కార్మికుల హక్కులపై పోరాడే మున్సిపల్ కార్మికులపై పోలీసు లాఠీఛార్జీ అమానుషం..!

## పని ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోకపోతే ఉద్యమిస్తాం




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కార్మికుల హక్కులపై పోరాడే మున్సిపల్ కార్మికులపై పోలీసు లాఠీఛార్జీ చేయడం అమానుషమని అదేవిధంగా పని ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించకపోతే ఉద్యమిస్తామని ఈనెల 12వ తేదీ అర్ధరాత్రి నుండి నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోగల 9వ వార్డును వర్క్ అవుట్ సోర్సింగ్ పేరిట ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించే చర్యలను విడనాడాలని మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా వేదాయపాలెం వద్ద శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులను పోలీసులు అక్రమ అరెస్టులు చేసి,లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ పాత మున్సిపల్ కార్యాలయం మాస్టర్ పాయింట్ వద్ద బద్వేలు మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ కోశాధికారి కాలువ శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల ఉపాధికి ఎసరు తెచ్చే విధంగా నెల్లూరు నగరంలో ప్రారంభించిన వర్క్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని అపాలని, మున్సిపల్ కార్మికులు గత 17రోజులుగా శాంతియుతంగా పోరాడుతున్నామన్నారు. నిర్ధాక్షిణ్యంగా నెల్లూరు మున్సిపల్ కార్మికులపై పోలీసు జులం ప్రదర్శించి సోమవారం మగ పోలీసులు మహిళా కార్మికులపై విరుచుకుపడి దొరికినవారిని దొరికినట్లు కొట్టడం, దుర్భాషలాడటం, మహిళలు చెప్పుకోలేని ప్రాంతాలలో శరీరంపై లాఠీలు, బూటు కాళ్లతో దుర్మార్గంగా దాడి చేయటాన్ని బద్వేలు మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)పట్టణ కమిటి ఖండిస్తున్నది.మాది మంచి ప్రభుత్వామని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పాలనలో దళిత, గిరిజన తెగలకు చెందిన మున్సిపల్ కార్మికులపై దాడికి తెగబడటం సిగ్గుచేటని, గతంలో 2014 నుండి 2019 మధ్య అధికారం చెలాయించిన తెలుగుదేశం పార్టీ పాలనలో 279 జి.ఓ ద్వారా వర్క్ ఔట్‌సోర్సింగ్ విధానాన్ని తెచ్చిందని, దీనికి వ్యతిరేకంగా ఆనాడు కార్మికులు నాలుగున్నర సంవత్సరాల పాటు రాజీ లేని పోరాటం చేశారని గుర్తు చేశారు.ఆ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఐదుగురు కార్మికులను పొట్టన పెట్టుకున్నదని,రాష్ట్రంలో కార్పొరేట్ సంస్థలకు పెద్ద పీట వేస్తూ ప్రపంచ బ్యాంకు విధానాలను అమలు చేయటంతోపాటు మోడీ సర్కార్ తెచ్చిన పట్టణ సంస్కరణలను మన రాష్ట్రంలో అమలు చేసి కార్మికులను, ప్రజలను కష్టలా సుడిగుండంలోకి నెట్టే తెలుగుదేశం కూటమి ప్రభుత్వ విధానాలను ప్రజలందరూ తిరస్కరించాలని,నెల్లూరులో విచక్షణా రహితంగా మహిళా కార్మికులపై దాష్టికానికి పాల్పడిన మగ పోలీసులు, లాఠీఛార్జిని ప్రోత్సహించిన సి.ఐ శ్రీనివాసరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపై కక్ష్య సాధింపు చర్యలు, నిర్బంధం మానుకోకపోతే రాష్ట్రవ్యాపితంగా ఉద్యమాన్ని ఉదృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు,గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ,కార్యదర్శి నాగరపు సత్యరాజు,కమిటీ సభ్యులు తెల్ల కిరణ్,ఇండ్ల చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన నూతనంగా ఎన్నికైన మున్సిపల్ రూరర్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యర్రగుంట్ల మున్సిపల్, రూరల్ వైఎస్ఆర్సిపి పార్టీ నూతన కమిటీ కార్యదర్శులు మంగళవారం రాత్రి నిడుజివ్వి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డిని కలిసి ఘనంగా సత్కరించారు. రూరల్ పార్టీ కమిటీ కార్యదర్శులుగా పీ.అలీ, యర్రగుంట్ల మున్సిపాలిటీ పార్టీ ఎగ్జిక్యూటివ్స్ పీ సురేష్ పీ ఓబయ్య లు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యతో పాటు కౌన్సిలర్ ప్రశాంత్, విద్యార్థి విభాగము నాయకులు షాహిద్ లతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# పేదలకుఇంటి స్థలపట్టాలు మంజూరు చేయాలి

## సిపిఎం నాయకులు డిమాండ్



**కలసపాడు మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని పుల్లారెడ్డి పల్లె గ్రామ పంచాయతీలో దళితులకు ఇంటి స్థల పట్టాల పంపిణీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సగిలి గుర య్య డిమాండ్ చేశారు మంగళవారం ఆయన పత్రికల ప్రతినిధులతో మాట్లాడుతూ గత 2007 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేసినారు. వీరికి ఇంటి పట్టాలు ఇవ్వకుండా ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని ఆరోపించారు ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు పేదలకు ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేసినట్లయితే గృహాలు నిర్మించుకొని జీవించగలరని పేదల పట్ల ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గురయ్య పెర్కొన్నారు ఇప్పటికైన పేదలకు న్యాయం చేయాలని కోరుతూ మండల తాసిల్దార్ మధురవాణి కి అర్జీ సమర్పించామని వెంటనే పేదల పట్ల దయ చేసి ఇట్టి స్థల పడ్డాను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా 2007 సంవత్సరము భూములు అసైన్మెంట్ భూములకు 600 మందికి పట్టాలు మంజూరు చేసినారు తప్ప ఇంతవరకు సబ్ డివిజన్ చేసి ఇవ్వలేదు అని సిపిఎం కార్యదర్శి గురవయ్య ఎమ్మార్వో మధురవాణి మాట్లాడుతూ ఇన్ని సంవత్సరములు ఏమి చేస్తున్నారని ఆమెతో అన్నారు ఆ విషయం ప్రజలు మాట్లాడుతూ మాకు ఎంతమందిరి అధికారులు వచ్చిన మాటలు చెప్పడం తప్ప ఎవరు మాకు న్యాయం చేయలేదు అన్నారు ఇప్పటికైనా చేయకపోతే మేము ప్రజల సహకారంతో ఆందోళన చేపడతామని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సుదర్శన్ ఆవాజ్ మండల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగూర్ వల్లి అధ్యక్షుడు హుస్సేన్ పీరా, ప్రజలు పాల్గొన్నారు.

# పాచికలపాడు, సి.గోపులాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది

## భూసార పరీక్షతో లాభాలు - మండల వ్యవసాయ అధికారి ఎం. సరస్వతి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పాచికలపాడు మరియు సిగోపలాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార పరీక్షల యొక్క ఆవశ్యకతను వివరించినారు ప్రతి మూడు పంటలకు లేదా మూడు సంవత్సరాలకి ఒకసారి భూసార పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలని, మోతాదుకి మించి వాడరాదని తెలియజేశారు నేలల్లో ఉన్న నీటిలో కరిగే లవణ పరిమాణాన్ని లవణ సూచిక ద్వారా తెలుసుకోవచ్చు ఈ సూచిక సాధారణ స్థాయి కంటే ఎక్కువ ఉంటే నేలలు చౌడుబారుతాయి భూమి సారవంతమైనప్పటికీ ఎక్కువ లవణ సాంద్రత వల్ల పంటలు సరిగా పండవు.పంట సాగుకు మంచి నీటిని వినియోగిస్తూ మురుగునీరు పోవడానికి తగు ఏర్పాట్లు చేసుకోవాలని ఎరువుల వలన లవణ సాంద్రత పెరగకుండా నేలలు చౌడువారకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. నేలల్లో తగిన సేంద్రియ పదార్థం ఉన్నప్పుడు మాత్రమే సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయి సూక్ష్మజీవుల సేంద్రీయ పదార్థాన్ని విచ్ఛిన్నం చేసి హ్యూమస్ ఏర్పడడానికి తోడ్పడతాయి దీనివల్ల నీరు పోషకాలను పట్టించే సామర్థ్యం పెరుగుతుంది నేలలో సేంద్రియ పదార్థం తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు ఎకరానికి నాలుగు టన్నులు మధ్యస్థంగా ఉంటే 2.5 టన్నులు సేంద్రియ ఎరువులు వేసుకోవాలని తెలియజేశారు భూమిలో పోషకాల స్థాయి మధ్యస్థంగా ఉన్నప్పుడు సిఫారసు చేసిన రసాయన ఎరువుల మోతాదును వాడాలి అలా కాక పోషక స్థాయి తక్కువ / ఎక్కువ ఉన్న యెడల సిఫారసు చేసిన మోతాదు కంటే 30% ఎక్కువ / తక్కువ వేయడం వలన సాధారణ దిగుబడులు సాధించవచ్చు. సేంద్రీయ ఎరువులు పచ్చిరొట్ట ఎరువులు జీవన ఎరువులను సమగ్ర పోషక యాజమాన్యంలో భాగం చేసుకుని రసాయనక ఎరువుల వాడకాన్ని 25-50 శాతం తగ్గించుకొని డబ్బులు ఆదా చేసుకోవచ్చని తెలియజేశారు వివిధ పంటలలో సూక్ష్మధాతు లోపాలను వాటి లక్షణాలు, లోప నివారణకు తగిన సూచనలను సలహాలను రైతులకు తెలియజేశారు విత్తన శుద్ధి తప్పక పాటించాలని మొదట శిలింద్ర మందుతో శుద్ధి చేసి తరువాత బ్యాక్టీరియా మందుతో శుద్ధి చేయాలని విత్తన శుద్ధి ద్వారా విత్తనంలో ఉండే ప్రమాదకర సూక్ష్మ క్రిములను నాశనం చేసి మొలకశాతాన్ని పెంచుతుందని తెలియజేశారు భూమిలో ఒకే పంట ప్రతి సంవత్సరము వేయడం కంటే పంట మార్పిడి చేయడం వలన అధిక దిగుబడిని సాధించవచ్చు అని తెలియజేశారు. రబి సీజన్లో సాగు చేసే పంటలైన వరి మినుము శనగ పంటలలో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం,సస్యరక్షణ చర్యలు,కలుపు నివారణ వంటి తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించడం జరిగింది. రసం పీల్చే పురుగుల ఉధృతిని తగ్గించుటకు జిగురు అట్టలు ఎకరాకి 20 చొప్పున లింగాకర్షణ బుట్టలు నాలుగు చొప్పున మొక్కకు ఒక అడుగు పైన పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు ప్రసన్న, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్వరూప ఇందిరా మరియు రైతులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీలో యువనేత నరేన్ రామాంజుల రెడ్డి

**చెన్నూరు మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక ఆ హామీలను అమలు చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేశారని కమలాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి పోచంరెడ్డి నరేన్ రామాంజుల రెడ్డి అన్నారు.చెన్నూరులో మంగళవారం నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ రీకాలింగ్ బాబు కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వైసీపీ హయాంలో మైనారిటీలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నరేన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తానని ప్రజలను భ్రమల్లోకి తీసుకెళ్లి అధికారంలోకి వచ్చాక అమలు చేయలేమని చేతులెత్తేశారన్నారు.కూటమి ప్రభుత్వం మైనారిటీలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు.ఈ సందర్భంగా వైసీపీ మైనారిటీ నాయకులు నరేన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు,మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసపురం లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్నితనిఖీ చేసిన జిల్లా అధికారులు

**బద్వేల్ (గోపవరం)మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గం లోని గోపవరం మండలంశ్రీనివాసపురం లొ నిర్వహిస్తున్న పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా అధికారులుతనిఖీ చేశారు. బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం , శ్రీనివాసపురం గ్రామములో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామ సభ ఏర్పాటు చేసి రైతులకు అన్నదాత శుకీభవ, పీఎం కిసాన్, డ్రోన్ పద్దతులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం నకు పర్యవేక్షణ చెయ్యడం కొరకు సహాయ వ్యసాయ సంచాలకులు వెంకట సుబ్బయ్య జేడి ఆఫీస్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామములో సాగు చేస్తున్న సోద్ద , కూరగాయలు, పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్య రక్షణ చర్యలు వివరించడం జరిగింది. ఎరువులు, విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు అలాగే యూరియా కొరత గురించి వివరించడం జరిగింది. ప్రకృతివ్యవసాయ పద్ధతులు అవు పెడ,మూత్రం, బెల్లం, పప్పు దినుసుల పిండి, పుట్ట మన్ను కలిపి 200 కిలోల ద్రవ జీవా మృతము తయారు చేయడం జరిగింది.వరి పొలం ను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది.రైతులను అప్రమత్తం చేయడం జరిగింది. జేడిఏ కార్యాలయ పర్యవేక్షణ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ మీకు పొలంపిలుస్తోంది ప్రోగ్రాం మీద రైతులతో ముఖాముఖీ గా మాట్లాడి ఎక్కడ జరుగుతున్న పథకాల గురించి తెలుసుకొని రైతులకు కావాల్సిన పనిముట్లు, విత్తనాలు, ఎరువుల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో మాట్లాడి మీరుచేస్తున్న పద్ధతులను ఇంకా మెరుగు పరచాలని సూచించడం జరిగింది. రైతు సోదరులు అధికారుల సలహాలతో ఉత్తమ యాజమాన్య పద్ధతులు ఆవలంబించాల్సిన ఆవసరం ఎంతైనా ఉంది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్థరన అధికారి ఓబయ్య,విజయ్ కుమార్ ,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విజయభాస్కర్ రెడ్డి , రైతులు పాల్గొన్నారు.